కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 13 డిసెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 254, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

మోడీని ప్రశంసలతో

ముంచెత్తిన పుతిన్

మోదీ నాయకత్వంలో భారత్‌లో గణనీయమైన పురోగతి ప్రపంచంలో అత్యంత వేగంగా భారత్ అభివృద్ధి



2

పదేళ్లలో మూడు రెట్లు పెరగనున్న

అణుశక్తి సామర్థ్యం

అణు విద్యుత్ ఉత్పత్తిలో ముందున్నాం కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

2

175 నియోజక వర్గాల్లో పరిశ్రమలు

20 లక్షల ఉద్యోగాల కల్పనపై కేబినెట్ సబ్ కమిటీ

యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయం

కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి డిసెంబర్ 12 (నిఘా న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కలెక్టర్ల సమావేశం జరిగింది. ఇందులో భాగంగా పరిశ్రమల శాఖపై ఆ శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎంతమంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించారన్నది ముఖ్యమని వ్యాఖ్యానించారు. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాల్సి ఉందని వెల్లడిరచారు. భూసేకరణ సమయంలో స్థానిక రైతులను కూడా భాగస్వాములను చేయాలని సీఎం ఆదేశించారు. ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమ, రామాయపట్నం వద్ద బీపీసీఎల్ రిఫైనరీ ఇలా వేర్వేరు పరిశ్రమలకు భూమి అవసరమని పేర్కొన్నారు. అమరావతి తరహాలోనే రైతులను పరిశ్రమలకు భూములిచ్చే అంశంలో భాగస్వాములను చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. వివిధ రంగాల్లో ఎంఎస్ఎంఈలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈలను ఎన్యుమరేషన్ చేయించే పని త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు. ఒక పరిశ్రమ తయారు చేసిన ఉత్పత్తి మరో పరిశ్రమకు ముడి సరుకు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై కేబినెట్ సబ్ కమిటీ వేశారని మంత్రి లోకేష్ అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలోనూ చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ప్రతీ పెట్టుబడి విషయంలోనూ కలెక్టర్లు జాగ్రత్తగా డీల్ చేయాలన్నారు. ఆర్సెలార్ మిట్టల్‌కు ఎన్ఎండీసీ ముడి ఇనుము ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని.. పైప్ లైన్ ద్వారా ముడి ఇనుము ఖనిజం వచ్చేలా చేయాలని కోరుతున్నారని లోకేష్ తెలిపారు. ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం ఉక్కుమంత్రికి, ఎన్ఎండీసీకి స్వయంగా నేనే ఫోన్ చేసి ఫాలోఅప్ చేస్తున్నాని ముఖ్యమంత్రి చంద్రబాబు

..మిగతా 2లో

పార్లమెంటు నుండి... పంచాయతీ వరకు

ఒకేసారి ఎన్నికలు

తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు, వంద రోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు

- జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం
- జమిలి ఎన్నికల అడ్డంకులను తొలగించేందుకు సిద్ధమవుతున్న కేంద్రం
- జమిలి ఎన్నికలు జరగాలంటే 18 రాజ్యాంగ సవరణలు చేయాలి
- పార్లమెంట్ ఉభయ సభల్లో 67 శాతం ఆమోదించాలి
- బిల్లుకు దేశంలోని సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి
- దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితా రూపకల్పన

న్యూఢిల్లీ డిసెంబర్ 12(నిఘా న్యూస్) జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్, పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు. అవిపూర్తైన వంద రోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు అంటే వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు మిగిలిన ఐదేళ్లూ పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడక పోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు

..మిగతా 2లో

ఒక్కసారే ఎన్నికలు మిగిలిన ఐదేళ్లూ పరిపాలనపై దృష్టి

కాంగ్రెస్ ప్రభుత్వానికి 50 శాతం ప్రజల మద్దతు

100 శాతం మద్దతుగా ఉంటారని అనుకోవడం లేదు

- మంత్రివర్గ విస్తరణపై హైమాండ్‌దే నిర్ణయం
- ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం
- హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదు
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

న్యూఢిల్లీ డిసెంబర్ 12 (నిఘా న్యూస్) మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క గురువారం ఢిల్లీలో అల్పాహారం ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఢిల్లీలో గురువారం రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు

..మిగతా 2లో

ధరణి సేవల నిలిపివేత

డేటాబేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కారణంగా నిలుపుదల

డిసెంబర్ 16 వరకు సేవలకు అంతరాయం

2

మంత్రివర్గ విస్తరణపై

జోరుగా ప్రచారం

సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ

ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ హైకమాండ్

ఢిల్లీలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క రాహుల్ గాంధీతో చర్చలు

2

ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

12 మంది మావోయిస్టులు మృతి

అబూజ్‌మడ్/ బస్తర్ డిసెంబర్ 12 (నిఘా న్యూస్) ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం మూడు గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడిరచారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ

..మిగతా 2లో

పొరపాట్లకు తావులేకుండా సర్వే

ఈనెల 31లోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి

ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం

సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం

కలెక్టర్‌లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్

మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ

ఇందిరమ్మ ఇండ్లపై ప్రభుత్వం వేగంగా అడుగులు

దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధింపు

హైదరాబాద్,డిసెంబర్ 12 (నిఘా న్యూస్) ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కలెక్టర్‌ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధించిన మంత్రి.. పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, సామాజిక సర్వే తదితర అంశాలపై సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి. ఈకార్యక్రమంలో సీఎం సలహాదారు, సీఎస్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31 లోగా పూర్తిచేయాలని మంత్రి

..మిగతా 2లో



వైసీపీని వీడుతున్న

ముఖ్యనేతలు

అదే కోవలో భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

2

రైతుకు బేడీలపై

రేవంత్ ఆగ్రహం

జైలులో గుండెపోటుకు గురయిన లగచర్ల రైతు

బేడీలతోనే రైతును ఆసుపత్రికి తరలింపు

తెలంగాణ పోలీసులు మరో దారుణం

ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్

2

అంబులెన్స్‌లో తేవాల్సిన

రైతుకు బేడీలు

రేవంత్ క్రూర మనస్తత్వానికి నిదర్శనం

గవర్నర్ ఈ అంశంపై విచారణకు ఆదేశించాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ డిసెంబర్ 12 (నిఘా న్యూస్) గుండెపోటుకు గురయిన లగచర్ల గిరిజన రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం, రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి

..మిగతా 2లో

మోడీని ప్రశంసలతో ముంచెత్తిన పుతిన్

న్యూఢిల్లీ డిసెంబర్ 12(నిఘా న్యూస్) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం సాంకేతికత, మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆవిష్కరణలతో సహా అనేక రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించింది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా భారత్ తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది. దీనంతటికీ మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు కారణమని, అందుకే భారత్ ప్రపంచంలోని శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా నిలుస్తుందంటూ పలువురు విదేశీ నేతలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇదే విషయాన్ని స్వయంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పలు వేదికలపై మాట్లాడటం ఆసక్తి రేపుతోంది. ఇటీవల రష్యాలో జరిగిన కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం. దార్శనికతను ప్రశంసించారు. ఆయన మార్గదర్శకత్వంలో భారతదేశం తీసుకున్న ముఖ్యమైన అభివృద్ధి చర్యలను హైలైట్ చేయడంతోపాటు అదంతా మోదీ క్రెడిట్ అంటూ పేర్కొన్నారు. తాను పిఎం మోదీ తరచూ మాట్లాడుతానని పేర్కొన్న పుతిన్ 'మేక్ ఇన్ ఇండియా', ఆత్మ నిర్భర్ భారత్ వంటి ప్రధాని కార్యక్రమాల పట్ల ప్రశంసలు కురిపించారు.దేశ అభివృద్ధికి అతని ముందున్న ఆలోచనా విధానాన్ని అభినందించారు. భారతదేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి చెందిన భవిష్యత్తు వైపు నడిపించడంలో ప్రధాని మోదీ అంకితభావాన్ని నొక్కిచెప్పిన రష్యా అధ్యక్షుడు పుతిన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.. యాదృచ్ఛికంగా, తను ప్రధానమంత్రి మోడీతో తరచుగా సంప్రదింపులు జరుపుతానని మేము అనేక విషయాలపై మాట్లాడుకుంటామని తెలిపారు. వాస్తవానికి, మేక్ ఇన్ ఇండియా ఆయన చొరవ గొప్పది అంటూ పేర్కొన్నారు. మోదీ భవిష్యత్తును చూసే వ్యక్తి. మేము అతనితో ఈ అవకాశాల గురించి ఎల్లప్పుడూ మాట్లాడుతాము. అలా ఉంటేనే సమగ్ర అభివృద్ధి సాధ్యం అంటూ పేర్కొన్నారు. ప్రపంచంలో భారతదేశం అద్భుతమైన వృద్ధిని గుర్తిస్తూ ప్రధాని మోదీ ఆర్థిక విధానాలను కూడా రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసించారు. "భారత్‌ను ఈ అభివృద్ధి వైపు, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించే దిశగా ప్రధాని ఎల్లవేళలా కృషి చేస్తున్నారు. ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. "అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం అత్యధిక వృద్ధి రేటును ప్రదర్శిస్తోంది. ఇది మిమ్మల్ని అభినందించాల్సిన విషయం అని పుతిన్ నొక్కిచెప్పారు. ఆర్థిక విస్తరణ, సాంకేతిక ఆవిష్కరణలను నడపడంలో భారతదేశం సాధించిన విజయాన్ని ఎత్తిచూపారు. భారతదేశం డ్యైనమిక్ గ్రోత్ హైటెక్ పరిశ్రమలపై వ్యూహాత్మకంగా దృష్టి సారించడం కోసం ఎక్కువగా గుర్తింపు పొందుతున్న తరుణంలో రష్యా అధ్యక్షుడి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అదనంగా, పుతిన్ నుంచి ఈ ప్రశంసలు రష్యా భారతదేశం మధ్య పెరుగుతున్న ద్వైపాక్షిక బలాన్ని కూడా నొక్కి చెబుతున్నాయి. ముఖ్యంగా, 2014లో ప్రధాని మోదీ ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా' ప్రచారం, భారత్‌ను గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా, ఈ చొరవ భారతదేశాన్ని స్వయం-ఆధారిత దేశంగా (ఆత్మనిర్భర్ భారత్) మార్చడంపై దృష్టి సారించింది. చివరికి దేశం ఎగుమతులను ప్రపంచ వ్యాప్తంగా పెంచడంతోపాటు గణనీయమైన వృద్ధిని సాధించింది.

175 నియోజక వర్గాల్లో పరిశ్రమలు

మొదటి పేజీ తరువాయి...

చెప్పారు. కలెక్టర్లు కూడా పెట్టుబడుల విషయంలో ఇదే తరహాలో సీరియస్‌గా ఫాలోఅప్ చేయాలని సూచించారు. "నేను మంత్రిని, కలెక్టర్‌ను అంతా నా దగ్గరకే రావాలన్న ఆలోచన వదిలేయాలని సీఎం సూచించారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన ఇబ్బందుల కారణంగా ఏపీకి మళ్లీ రాబోమని వెళ్లిపోయారని దాన్ని సరిదిద్దేందుకు నానా తంటాలు పడుతున్నామని సీఎం వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు ఆలస్యమైతే వారికి వయబిలిటీ విషయంలో ఇబ్బందులు వస్తాయని ఆ కారణంగా ఇతర రాష్ట్రాల వైపు వారు చూసే అవకాశం ఉందన్నారు. అందుకే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై పదేపదే చెబుతున్నట్టు వెల్లడించారు. పర్యాటకం కూడా ఉపాధి కల్పనలో కీలకమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి...

ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి 50 శాతం ప్రజల మద్దతు

మొదటి పేజీ తరువాయి...

ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలు చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తు చేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డ్కెట్ చార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లి దండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

పారపాట్లకు తావులేకుండా సర్వే

మొదటి పేజీ తరువాయి...

ఆదేశించారు. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి 500 మందికి ఒక సర్వేయర్‌ను నియమించుకోవాలన్నారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ఎక్కడ్కెనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ముందు రోజు రాత్రే ప్రజలకు సమచారం ఇవ్వాలని స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. దరఖాస్తుల విషయంలో పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్‌లు సమీక్షించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు మంత్రి.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియని.. ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నట్లు కలెక్టర్లకు మంత్రి పొంగులేని సూచించారు.

పార్లమెంటు నుండి పంచాయతీ వరకు ఒకేసారి ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి...

తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే, 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉన్నది.జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే లాజిస్టిక్స్ సమస్య అడ్డంకిగా మారుతున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. ఈవీఎం యంత్రాలతో పాటు వందశాతం వీవీ ప్యాట్స్ అందుబాటులో ఉంచడం అనేది పెద్ద సమస్యని అంటున్నారు. ఎన్నికల సామగ్రిని భద్రపరచడానికి తగినన్ని గోడౌన్ల

కూడా సమస్యగా మారింది. 15 ఏండ్ల కోసారి ఈవీఎంలను మార్చాల్సి ఉంది. ఈవీఎంలలో 40 శాతం వరకు డెడ్‌లైన్ దాటినవేనని నిపుణులు చెబుతున్నారు. 2009 లోక్‌సభ ఎన్నికలకు వెయ్యి 115 కోట్లు, 2014లో 3వేల 870 కోట్లు ఖర్చు అయితే, 2019లో ఈ ఖర్చు పది వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు అంచనా. ఇక శాసనసభ ఎన్నికల నిర్వహణను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఒక్కొక్క రాష్ట్రానికి రూ. 250 కోట్లు ఖర్చవుతుందనుకుంటే, మొత్తం 28 రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభ ఎన్నికలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు కలిపి అయ్యే ఖర్చు పెద్దమొత్తంలో ఉండబోతోంది. జమిలి వల్ల లాభాలు చూస్తే, తరచూ వచ్చే ఎన్నికల కోడ్ వంటి అడ్డంకులు తప్పడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వాలు దృష్టి సారించవచ్చు. ఎన్నికల వ్యయం, సిబ్బంది వినియోగం, నిర్వహణ భారం తగ్గుతుంది. ఓటింగ్ శాతం పెరుగుతుంది. ఒకేసారి ఎన్నికల నిర్వహణతో ఓటు వేయడానికి ప్రజలు తరుచూ వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉత్పాదకత పెరుగుతుంది. నష్టాలు కూడా ఉన్నాయి. భారత్ వంటి అత్యధిక జనాభా కలిగిన దేశంలో ఒకేసారి ఎన్నికలు కష్టం. పారదర్శకతపై అనుమానాలు కలుగొచ్చు. జమిలిపై రాజ్యాంగంలో ప్రస్తావన లేదు కాబట్టి, ఇప్పటికైతే ఇది రాజ్యాంగ విరుద్ధం. గడువులోపే ప్రభుత్వాలు పడిపోతే జమిలి లక్ష్యమే దెబ్బతింటుంది. అవిశ్వాసం ఎదుర్కొనే ప్రభుత్వాల విషయంలోనూ ఇది జరుగొచ్చు. జమిలితో జాతీయ పార్టీలకు మేలు జరుగొచ్చు. జాతీయ అంశాల ఆధారంగా అసెంబ్లీకి కూడా ప్రజలు ఓటేస్తే, ప్రాంతీయ పార్టీలు ఎన్నికల్లో దెబ్బతినే ప్రమాదం ఉంది. జమిలి నిర్వహణకు భారీగా సిబ్బంది, ఈవీఎంలు, వీవీప్యాట్లు అవసరం.

వైసీపీని వీడుతున్న ముఖ్యనేతలు

పశ్చిమగోదావరి, డిసెంబర్ 12 (నిఘా న్యూస్) ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీకి కీలక నేతలు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్నారు ఆ పార్టీ సీనియర్ నేతలు. ఏళ్లుగా ఆ పార్టీని అంటిపెట్టుకున్న నేతలు సైతం ఇప్పుడు ఆ పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. సిద్ధమవడం ఏంటి.. ఆల్రెడీ కొందరు ముఖ్య నేతలు పార్టీ వీడగా.. మరికొందరు పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. గురువారం ఉదయాన్నే మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అవంతీ శ్రీనివాస్ ఊహించని రీతిలో తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. ఇలా ఉండగానే మరో కీలక పరిణామం వైసీపీని భారీగా కుదిపేసింది. ఇదేకోవలో మరో నేత వైసీపీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నారు. జగన్ పార్టీకి రాజీనామా చేసేందుకు భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కొంతకాలంగా వైసీపీ కార్యక్రమాలకు గ్రంధి శ్రీనివాస్ దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే మరికొన్ని

రాజీనామాలు ఉంటాయని వార్తలు వస్తున్నాయి. ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఆ తర్వాత ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేస్తారని వైసీపీలోనే పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీన్ని బట్టి చూస్తే రాజీనామాలు ఇప్పట్లో ఆగే పరిస్థితి అయితే కనిపించట్లేదు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత, వైసీపీ నేతల్లో అంతర్మథనం మొదలైనట్లుంది. గత ఐదేళ్ల పాలన దృష్ట్యా రాష్ట్రంలో పార్టీకి భవిష్యత్ లేదనే నిర్ణయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారట. అందుకే.. పక్క చూపులు చూస్తున్నారట. ఇప్పటికే చాలా మంది ముఖ్య నేతలు వైసీపీని వీడగా మరికొందరు అదే ఆలోచనలో ఉన్నారు. ఇక కొందరు నేతలైతే అసలు పార్టీలో ఉన్నారో, లేదో కూడా తెలియడం లేదు. పార్టీతో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కీలక నేతలు ఎన్నికల తర్వాత వైసీపీకి దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్థితి బట్టి చూస్తే వైసీపీ దుకాణం త్వరలోనే బంద్ అవడం ఖాయం అని పొలిటికల్ సర్కిల్‌లో టాక్ నడుస్తోంది.

రైతుకు బేడీలపై రేవంత్ ఆగ్రహం

హైదరాబాద్ డిసెంబర్ 12 (నిఘా న్యూస్) తెలంగాణలో లగచర్ల రైతుల పోరాటం తీవ్ర రాజకీయ పరిణామాలకు దారి తీసిన విషయం తెలిసిందే. అయితే అధికారులపై దాడికి పాల్పడ్డారనే ఆరోపణలతో ఆ గ్రామ రైతులను అరెస్ట్ చేసి జైలులో ఉంచిన విషయం తెలిసిందే. వారికి సంబంధించి కేసు విచారణలో ఉంది. అయితే దాడి నెపంతో అమాయక రైతులపై పోలీసులు క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికే లగచర్లలో బీభత్సం సృష్టించిన పోలీసులు తాజాగా మరో దారుణానికి పాల్పడ్డారు. అనారోగ్యానికి గురయిన లగచర్ల రైతును బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం సంచలనంగా మారింది. పోలీసుల చర్య రాజకీయ దుమారం రేపింది. ఆ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేయగా, ప్రతిపక్షాలు మండిపడుతుండడంతో ముఖ్యమంత్రి స్పందించి సంబంధిత పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలోని రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటుపై తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో రైతులు తీవ్రంగా వ్యతిరేకించిన సమయంలో అధికారులను ఘెరావ్ చేశారు. అధికారులపై దాడికి పాల్పడ్డారనే కారణంతో అమాయక రైతులను అరెస్ట్ చేశారు. కొందరు సంగారెడ్డి రెడ్డి జైలులో ఉండగా మరికొందరు ఇతర జైళ్లల్లో ఉన్నారు. తాజాగా అరెస్టయిన రైతుల్లో ఇద్దరు అనారోగ్యానికి గురయ్యారు. సంగారెడ్డి జైల్లో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్‌కు గుండె నొప్పి వస్తే ఆ సమాచారం బయటకు రానివ్వకుండా ఆస్పత్రికి తరలించారు. లగచర్ల రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులను సీఎం ఆరా తీశారని సమాచారం. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని అధికారులను నిలదీసినట్లు

తెలుస్తోంది. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించారని సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, హరీశ్ రావుతో పాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తదితరులు ఈ సంఘటనను ఖండించారు.

అంబులెన్స్‌లో తేవాల్సిన రైతుకు బేడీలు

మొదటి పేజీ తరువాయి...

కేటీఆర్ తెలిపారు. జైలులో ఉన్న రైతు బిడ్డ హీర్యా నాయక్‌కు నిన్న గుండెల్లో నొప్పి వస్తే, వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబసభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. ఆస్పత్రికి తరలించకుండా చికిత్స అందించకుండా అమానవీయంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్ గుండెపోటుకు గురవగా అతడిని బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ఖండిస్తూ హైదరాబాద్‌లోని నంది నగర్‌లో ఉన్న తన నివాసంలో కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తోందని బేడీలు వేసి అవమానించడాన్ని తీవ్రంగా ఖండిరచారు. ఈ సందర్భంగా లగచర్ల రైతులకు తాము అండగా ఉంటామని ప్రకటించారు. 'హీర్యా నాయక్‌తోపాటు లగచర్ల రైతులు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం బాగాలేదని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి' అని కేటీఆర్ వివరించారు. రైతుబిడ్డకు బేడీలు వేసి అన్యాయంగా అమానవీయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకువచ్చింది. స్ట్రెచర్‌పై అంబులెన్స్‌లో తీసుకురావాల్సిన మనిషిని బేడీలు వేసి తీసుకువచ్చారు. ఇంతటి దుర్మార్గమైన అమానవీయమైన ప్రవర్తన క్షమార్హం కాదని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. ఇలా చేయడం రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే. కొత్త క్రిమినల్ చట్టం బీఎన్ఎస్ఎస్ ప్రకారం కూడా.%శ్రీ% పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రయల్స్ ఖైదీల హక్కులను హరించడమే అని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలి. గవర్నర్ కూడా ఈ అంశంపై విచారణకు ఆదేశించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రైతులను వేధిస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం జైపూర్‌లో విందులు వినోదాలలో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారు. కానీ తెలంగాణ గిరిజన రైతులు మాత్రం జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి హృదయం ఉంటే గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే కేసులు రద్దు చేయాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 'మేము చెప్పిందే నడవాలని అహంకారంతో రేవంత్ రెడ్డి ఆయన సోదరులు గిరిజన రైతన్నల ప్రాణాలు తీస్తున్నారని ఆరోపించారు. నా మాట వినలేదు అనే ఏకైక కారణంతోనే లగచర్ల రైతులపై రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. బేషజాలకు పోకుండా గిరిజన రైతులపై అక్రమ కేసులను వెనక్కి తీసుకొని జైలు నుంచి విడిపించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి మాత్రం కక్షపూరితంగా రైతులపై కేసులు పెట్టించారు. ఆయన అహంకారం దెబ్బతిన్నదని, ప్రతిష్ఠకు తీసుకొని అదే రోజు 17 మంది రైతన్నలను అరెస్ట్ చేయించారని గుర్తుచేశారు. అదుపులోకి తీసుకున్న రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ టార్చర్ చేశారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

మంత్రివర్గ విస్తరణపై జోరుగా ప్రచారం

హైదరాబాద్ డిసెంబర్ 12 (నిఘా న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సహా మరో 11 మంది మంత్రులతోనే రేవంత్ సర్కార్ నడుస్తోంది. ఇంకా మరో ఆరుగురికి కేబినెట్‌లో అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతీ సారి క్యాబినెట్ విస్తరణ జరుగుతుందని ప్రచారం జరిగింది. కానీ ఇతర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ హైకమాండ్ ఆదిశగా అడుగులు లేయలేదు. కొత్త యేడాదిలో సరికొత్త జోష్‌తో తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిస్తానని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సీఎం ప్రకటనకు తగినట్టుగానే సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తోంది. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఫోకస్ పెట్టింది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం ఢిల్లీకి చేరింది. కేబినెట్‌లో కొత్త ముఖాల జాబితా షార్ట్ లిస్ట్ చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో అధిష్టానం ముందు ఉంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చించారు. తమ అనుచరులకు కేబినెట్ బెర్తులు ఇవ్వాలని అటు రేవంత్ రెడ్డి, ఇటు భట్టి విక్రమార్క పార్టీ హైకమాండ్‌కి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై మళ్లీ రాహుల్ గాంధీతో చర్చించి ఫైనల్ గా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 11 మంది మంత్రులు ఉండగా ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మాత్రం ప్రాతినిధ్యం దక్కలేదు. ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం ఇంకా ఆరుగురు కొత్త వారికి కేబినెట్‌లో చోటుకి అవకాశం ఉంది. దీంతో కచ్చితంగా ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల వారికి కేబినెట్ విస్తరణలో బెర్త్ ఖచ్చితంగా దక్కే అవకాశం ఉంది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలకు మంత్రి పదవులతో పాటు మిగిలిన మరో రెండు పదవులు ఎవరికి ఏ జిల్లాకు దక్కుతాయనే ఉత్కంఠ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొంది. అయితే కేబినెట్ విస్తరణలో మిగిలిన మంత్రి పదవుల భర్తీతో పాటు ఇప్పుడు మంత్రులకు ఉన్న శాఖలు మార్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కేబినెట్ విస్తరణతో పాటు ఇప్పటికీ ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పోస్టులను కూడా భర్తీ చేస్తారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సీఎం, డిప్యూటీ సీఎం ఢిల్లీ టూర్ల నేపథ్యంలో సంక్రాంతి నుంచి పూర్తి సైన్యంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన పరుగులు పెట్టించనున్నారని కాంగ్రెస్‌లో జోష్ కనిపిస్తోంది.

పదేళ్లలో మూడు రెట్లు పెరగనున్న అణుశక్తి సామర్థ్యం

అణు విద్యుత్ ఉత్పత్తిలో ముందున్నాం కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ డిసెంబర్ 12(నిఘా న్యూస్) భారత అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గత దశాబ్ద కాలంలో 2014లో 4,780 మెగావాట్ల నుంచి 2024 నాటికి 8,081 మెగావాట్లకు చేరుకుందని కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం లోక్‌సభలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2031-32 నాటికి అణుశక్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగి 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం తొమ్మిది అణు విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని, అనేక ఇతర ప్రాజెక్టులు ప్రీ-ప్రాజెక్ట్ దశలో ఉన్నాయని, అణుశక్తి సామర్థ్యాన్ని విస్తరించడంలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. 10 అణు రియాక్టర్లకు పెద్ద

ఈ నెల 22న.. శ్రీకాలభైరవ ఆలయ బ్రహ్మోత్సవాలు

హరీష్ రావు, బండారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించిన నిర్వాహకులు

ఉప్పల్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్‌లోని శ్రీ స్వయంభు కాలభైరవ దేవాలయం బ్రహ్మోత్సవాలకు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ నెల 22, 23 తేదీలలో ఆలయ బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే.. నూతన కమిటీకి బండి అభినందనలు

కరీంనగర్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కమిటీకి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. టి యు డబ్ల్యూ జే (ఐజేయు) నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గాండ్ల శ్రీనివాస్ కార్యదర్శిగా ఎన్నికైన కొయ్యడ చంద్రశేఖర్ కోశాధికారిగా ఎన్నికైన గాజుల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంపత్ లకు, నూతన కమిటీ కార్యవర్గ సభ్యులందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం శుభాకాంక్షలు తెలిపారు.

మురుగు సమస్యకు పరిష్కారం

మ్యాన్ హోల్ క్లీనింగ్ పనులను పర్యవేక్షించిన కెంచె లక్ష్మీనారాయణ

పహాడీషరీఫ్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీ 18 వ వార్డులో కెంచె లక్ష్మీనారాయణ మురుగు సమస్యను పరిష్కరించారు. గురువారం 18వ వార్డులో గల్ఫర్ మిషన్ తో చేపడుతున్న క్లీనింగ్ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు, మూడు రోజులుగా వార్డులో మ్యాన్ హోల్ లీకేజీ కారణంగా మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి విషయం చెప్పగా ఆయన స్పందించి గల్ఫర్ మిషన్ ను పంపించడంతో క్లీనింగ్ చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇన్చార్జి శ్రీనివాస్, సూపర్వైజర్ కుమార్ పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం.. విద్యాసంస్థల విభాగం అధ్యక్షులుగా రామ నరసయ్య

రామంతాపూర్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ అనుబంధ విభాగమైన రాష్ట్ర విద్యా సంస్థల విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీ. రామనర్సయ్య రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాట్ రాజకుమార్ రాష్ట్ర సంఘ కార్యాలయంలో అందజేశారు. రాష్ట్ర విద్యాసంస్థల విభాగం అధ్యక్షుడిగా నియమితులైన పీ.వీ.రామ నరసయ్య ను రాష్ట్ర పద్మశాలి సంఘం కమిటీ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అనుబంధ రాష్ట్ర విద్యాసంస్థల విభాగం అధ్యక్షుడిగా ఎన్నికైన పివి రామ నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ సూచనల మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యాసంస్థలు నెలవంక సమస్యలు ఎదుర్కొంటున్న కులస్తులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 17న హరిహర కళా భవన్ లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరుగుతుంది. సభ్యులందరూ హాజరై పద్మశాలి సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని రామనర్సయ్య విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు బహుమతుల ప్రధానం

మనోహరాబాద్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలోని జేఎంజె పాఠశాలలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ టోర్నమెంట్ లో వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో ఇతరత్రా ఆట పోటీల్లో నైపుణ్యత ప్రదర్శించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఇందులో వివిధ శాఖల అధికారులు, స్కూల్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

గీతం పూర్వ విద్యార్థికి అరుదైన గౌరవం

- ప్రపంచ సదస్సులో వక్తగా, న్యాయనిర్ణేతగా అవకాశం
- గ్లోబల్ ఐకాన్ అవార్డుతో సత్కారం

పటాన్ చెరు, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అమెజాన్ రోబోటిక్స్ లో సిస్టమ్స్ డెవలప్ మెంట్ ఇంజనీర్-2గా పనిచేస్తున్న అనూజ్ సురావ్ కు అరుదైన గౌరవం దక్కింది. ఈనెల 6 నుంచి 12వ తేదీ వరకు అమెరికా, కేంబ్రిడ్జ్ లోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ పరిశోధనా సదస్సు (గ్లోబల్ రీసెర్చ్ కాన్ఫరెన్స్-2024)లో వక్తగా, న్యాయనిర్ణేతగా పాల్గొనడంతో పాటు 'గ్లోబల్ ఐకాన్ అవార్డు'తో సత్కారం పొందారు. బెంగళూరుకు చెందిన గ్లోబల్ ఎకనామిక్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ హరికృష్ణ మారం నేతృత్వంలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో రోబోటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ రంగాలకు అనూజ్ చేసిన సేవలను గుర్తిస్తూ గ్లోబల్ ఐకాన్ అవార్డుతో సత్కరించారు. అమెరికా అంకుర సంస్థల నిపుణుడు, వక్త, మార్గదర్శి, వ్యవస్థాపకుడు బారన్ అలెక్ స్టెరన్ చేతుల మీదుగా ఈ సత్కారాన్ని అందుకోవడం విశేషం. అడాప్టివ్ ఇంటర్ ఫేస్ తో ఏడబ్ల్యూఎస్ క్లౌడ్, కృత్రిమ మేధ ఆధారిత ఆటోమేటెడ్ రోబోటిక్ సిస్టమ్ పై అనూజ్ సంచలనాత్మక పరిశోధనా పత్రం సమర్పించారు. అంతేగాక తన పరిశోధనాంశాలను అక్కడ ప్రదర్శించడమే గాక, వినూత్న పరిశోధనా పత్రాల ఎంపికలో న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరించారు. అత్యాధునిక కృత్రిమ మేధస్సు, అడాప్టివ్ ఇంటర్ ఫేస్ ల ఏకీకరణను ప్రస్ఫుటించేలా అనూజ్ అధునాతన రోబోటిక్ సిస్టమ్ లను చూసేందుకు సదస్సుకు హాజరైన వారికి వీలు కల్పించారు. సంకల్ప్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా సామాజిక సేవ, అనాథలను ఆదుకోవడమే గాక, గీతం విద్యార్థిగా ప్రఖ్యాత ఐటీసీ సంస్థ నుంచి పర్యావరణ పరిరక్షణకు గాను నేషనల్ గ్రీన్ లీడర్ అవార్డును అనూజ్ అందుకున్నారు. ఆ తరువాత న్యూయార్క్ విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో ఎంఎస్ చేసి, అమెరికాలోనే స్థిరపడ్డారు.

అయ్యప్ప స్వాములకు ప్రత్యేక రైళ్లు

- కోవెలకుంట్ల, బేతంచెర్ల రైలు మార్గంలో రాను,
- పోను అయ్యప్ప స్వామి భక్తులకు ఎనిమిది ప్రత్యేక రైళ్లు
- ఎంపీ డాక్టర్.బైరెడ్డి శబరి

నంద్యాల, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): నంద్యాల జిల్లా కేంద్రం మీదుగా బనగానపల్లె, కోవెలకుంట్ల రైలు మార్గంలో నాలుగు ప్రత్యేక రైళ్ళు, పాణ్యం, బేతంచెర్ల, డోన్ రైలు మార్గంలో 4 ప్రత్యేక రైళ్లు అయ్యప్ప మాలాదారణ దీక్ష స్వాములకు శబరిమల వెళ్లేందుకు, తిరిగి వచ్చేందుకు మొత్తం 8 ప్రత్యేక రైళు కేంద్ర రైల్వే శాఖ నడుపుతుందని నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం తెలిపారు. గుంటూరు నుండి కొల్లంకు ఎనిమిది స్పెషల్ రైళ్లు, కొల్లం నుండి నంద్యాల వైపు ఎనిమిది స్పెషల్ ట్రెయిన్లు నడుపుతున్నారని ఆమె వివరించారు. తన విజ్ఞప్తి మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ఈ 8 ప్రత్యేక రైళ్లు నంద్యాల జిల్లా అయ్యప్ప స్వామి భక్తులకు, జిల్లా ప్రజలకు వేశారని, నంద్యాల నుంచి బనగానపల్లె, కోయిలకుంట్ల రూట్లో, నంద్యాల నుంచి పాణ్యం, బేతంచేర్ల, డోన్ మీదుగా డిసెంబర్, జనవరి నెలలో ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయని అయ్యప్ప స్వామి భక్తులు, జిల్లా ప్రజలు ఈ ప్రత్యేక రైళ్ల ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ బైరెడ్డి శబరి కోరారు. గతంలో ప్రకటించిన రెండు స్పెషల్ ట్రెయిన్ లకు రాను పోను టైమింగ్ సరిగ్గా లేవని రైల్వే అధికారులకు తెలిపామని, శబరిమల వెళ్లిన భక్తులకు తిరిగి రావడానికి మరొక ట్రెయిన్ లేకపోవడంతో, ఇప్పుడు ప్రకటించిన స్పెషల్ ట్రెయిన్ లు శబరిమల వెళ్లిన భక్తులు మాల విరమించిన తరువాత తిరిగి వచ్చే వెసలుబాటు ఉంటుందని ఆమె తెలిపారు.

మురుగునీటి కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు

దుర్వాసనతో ప్రజలకు అవస్థలు

ప్రొద్దుటూరు, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): ప్రధాన మురుగునీటి కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు నిలిచి మురుగునీటి ప్రవాహానికి ఇబ్బంది ఏర్పడింది. దీంతో కాల్వ నుండి దుర్వాసన రావడంతో అవస్థలు పడుతున్నామని ప్రజలు తెలిపారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకెళితే, పట్టణంలోని గాంధీ రోడ్డులోని మెడినోవ హాస్పిటల్ ప్రాంతంలో మురుగు కాలువలు చెత్తతో పూడిపోయి మురుగు నిల్వ చేరి దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ చెత్తను తొలగించండి మహా ప్రభో అంటూ వేడుకున్నారు. గాంధీ రోడ్ ప్రధాన కాలువలో మురుగు కాలువగా మారిన కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తతో నిండిపోయింది. దుర్గంధం వెదజల్లుతూ దోమలకు నిలయంగా మారింది. ఎగువ ప్రాంతంలో వచ్చే నీటితో కాలువలు నిండి మురుగునీరు పోకుండా నిలిచినప్పటికి కాలువల్లో పూడిక తీయించడంపై అధికారులు దృష్టి సారించడం లేదు. అధికారులు, పాలకులు స్పందించి మురుగునీటి కాలువల్లో పూడిక తీయించాలని ఆయా ప్రాంత వాసులు వేడుకుంటున్నారు.

కుల మతాలకు అతీతంగా... మహనీయుల విగ్రహాల ఏర్పాటు

మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

పహాడీ షరీఫ్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): మహేశ్వరం చౌరస్తాలో పార్టీలకు అతీతంగా జాతీయోద్యమ, సంఘ సంస్కర్తల నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని నియోజకవర్గ బాధ్యుడు, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. కుల, మతాలకు అతీతంగా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి, భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని కేఎల్ఆర్ కాంగ్రెస్ సహా విపక్ష నాయకులకు సూచించారు. ఏ వర్గం అసంతృప్తి కాకుండా, వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చౌరస్తా రింగ్ లోపల విగ్రహాలను నిలపాలన్నారు. మెడికల్, నర్సింగ్ కాలేజీలకు 30 ఎకరాలు మహేశ్వరం పట్టణంలో క్షేత్ర పర్యటన చేసి పలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీలకు మహేశ్వరం మండలంలో 30 ఎకరాల స్థలం సేకరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. మెడికల్ కాలేజీ 25 ఎకరాలు, నర్సింగ్ కాలేజీ ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయటం వల్ల రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునాతన వైద్య సదుపాయాలు కల్పించవచ్చని లక్ష్మారెడ్డి చెప్పారు. వైద్య సేవల కోసం కె.ఎల్.ఆర్ ట్రస్ట్ ఎంత ఖర్చైనా భరిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

రేపు కురుమల ఆత్మగౌరవ భవనం ప్రారంభం

- హాజరు కానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న

కరీంనగర్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): హైదరాబాద్ కోకాపేటలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి శనివారం ప్రారంభించ నున్నారు. గురువారం కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ, రాష్ట్ర కార్యదర్శి ఎలుకపెల్లి లచ్చయ్య కురుమ, కురుమ పంచాయతీ కమిటీ జిల్లా అధ్యక్షులు కోరే గట్టయ్య కురుమ కడారి వీరయ్య కురుమ కరీంనగర్ లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ యేగ్గె మల్లేశం కురుమ ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కురుమ, కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధరామయ్య కురుమ, పొన్నం ప్రభాకర్, మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కురుమ హాజరు కానున్నారన్నారు. ప్రారంభోత్సవానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు కడారి రాయుడు కురుమ, డైరెక్టర్ ఈరెళ్ళ అంజయ్య, కడారి మల్లేశం, పెద్దిగారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకున్న 35 వ వార్డు టీడీపీ ఇంచార్జ్ ఉట్టి లక్ష్మీ నారాయణను గురువారం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పరామర్శించారు. స్థానిక 35వ వార్డులోని ఆయన నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఎమ్మెల్యే వెంట నాయకులు బద్వేలి శ్రీనివాసులు రెడ్డి, తలారి పుల్లయ్య ఉన్నారు.

రాజన్న సేవలో సినీ నటి కల్పలత

వేములవాడ, డిసెంబరు 12 (నిఘా న్యూస్): దక్షిణ కాశీ వేములవాడ రాజన్నను తెలుగు సినీ నటి గార్లపాటి కల్పలత పుష్ప 2 తెలుగు చిత్రం పుష్పలో తల్లి పాత్రలో నటించారు. రాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. అనంతర ఆశీర్వచన మండపంలో ఆలయ అర్చకులు లడ్డు ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు. స్వామివారిని దర్శించు కోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.

అమరజీవి కామ్రేడ్ సోమ రాజన్నకు నేతల నివాళులు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): మియాపూర్ స్టాలిన్ నగర్ లో ఎంసీపీ ఐ (యు)గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ సోమ రాజన్న, అమరవీరుడు కామ్రేడ్ గోనె చేరాలు వర్ధంతి సందర్భంగా స్టాలిన్ నగర్ లో వారి చిత్రపటాలకు పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్ సోమ రాజన్న ఎంసిపిఐ (యు)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా కేంద్ర కమిటీ సభ్యులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కష్టజీవుల పక్షాన పోరాటం చేసిన నేత కామ్రేడ్ సోమరాజన్న అన్నారు. ఎం సిపిఐ (యు) నాయకులు అమరజీవి కామ్రేడ్ గోనే చేరాలు పార్టీలో అంచలంచలుగా ఎదుగుతున్న సమయంలో హత్యకు గురయ్యారన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలోఎంసీపీ ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, ఇస్లావత్ దశరథ్ నాయక్, కమిటీ సభ్యులు పి.భాగ్యమ్మ, ఎం.రాణి, తుడుం పుష్పలత, స్థానిక సభ్యులు పాల్గొన్నారు.

హింసకు చోటు లేని సమాజం కోసం కృషి

సహజీవనం సామాజిక న్యాయం ప్రాతిపదికగా మానవ హక్కులు

ఆచార్య జి.హరగోపాల్

ఉప్పల్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో విశ్వ మానవ హక్కుల ప్రకటన వజ్రోత్సవ వేడుకలు రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మన హక్కులు, మన భవిష్యత్తు, వర్తమానకాల సవాళ్ళ" అనే అంశంపై ఆచార్యులు జి.హరగోపాల్ విస్తృత ఉపన్యాసం చేశారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సహజీవనం, సామాజిక న్యాయం ప్రాతిపదికగా మానవహక్కుల తీర్మానం రూపొందించబడిందని పేర్కొన్నారు. ఆకలి, ఆధిపత్యం, వివక్షత, వ్యవస్థీకృత హింస లేని సమాజం కనీస మానవహక్కు అని వివరించారు. ఈ కార్యక్రమంకి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, సదస్సు సమన్వయ కర్తలు పి.విజయ్ కుమార్, ఎన్.ఎస్.ఎస్.పిఓ జల్దా. విశ్వనాథ్ కుమార్, డా.ఎన్.రాజశ్రీ, డా.సిహెచ్. సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్. చంద్రసాగర్, కె.అరుణ, పి.ధనలక్ష్మి, పి.వెంకటేశ్వర్లు, జి.శ్రీదేవి, కె.భాగ్యలత, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం

ఇల్లందు, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): ఇల్లందు పట్టణ 13వ వార్డ్ నందు ఇందిరమ్మ ఇండ్ల సర్వే కోసం కమిటీ సభ్యులైన మడుగు వెంకటలక్ష్మి రాంబాబు వెంకన్న సోను సునీత ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మడుగు వెంకటలక్ష్మి మాట్లాడుతూ సొంత ఇంటి కల కోసం, ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరుపేదల ఆశలు చిగురించేలా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు అసలైన నిరుపేదలకు అందేలా చూడటమే ఇందిరమ్మ ఇండ్ల కమిటీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ పెద్దలు మడుగు సాంబమూర్తి బొల్లి రాజు మాలోత్ రాజేష్. ఈశ్వర్ లాల్ రాజబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పై కార్పొరేటర్ సమీక్ష

హాజరైన కార్పొరేటర్ భర్త బి.వెంకట్ రెడ్డి

అంబర్ పేట్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): బాగ్ అంబర్ పేట్ డివిజన్ కు సంబంధించిన అభివృద్ధి పనులపై కార్పొరేటర్ పద్మ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ను నిర్వహించారు. స్థానిక శారద నగర్ కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్.హేమలత,వాటర్ వర్క్స్ డీజీఎం విష్ణువర్ధన్ రావు, మేనేజర్ మహమ్మద్ మజీద్, వర్క్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, జిహెచ్ఎంసి డిఈ ప్రశాంతి,ఏఈ మనీషా, వర్క్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్, గోవిందా అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి భక్తుల అభిషేకాలు

ముస్తాబాద్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం మణికంఠ సన్నిధానం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి అష్టాభిషేకాలు రాజు గురుస్వామి ఘనంగా నిర్వహించారు. భక్తులు ప్రజలు ఆరోగ్యంగా ఐశ్వర్యాలతో కలకాలం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గురువారం గణపతి హోమం అనంతరం అయ్యప్ప స్వామికి పాలాభిషేకం, పెరిగాభిషేకం, నెయ్యాభిషేకం, గంధాభిషేకం, బస్మాభిషేకం, పన్నీర్ అభిషేకం పుష్పాభిషేకం, కనకాభిషేకాలు పలు రకాల అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం గురుస్వామి, బాలాజీ స్వామి సంతోష్ స్వామి, రాజేందర్ స్వామి, కాలభైరవరాజు స్వామి, తెర్లు మద్ది రాజు స్వామి, దబ్బెడ రాజు స్వామి, అజయ్ స్వామి, విజయ స్వామి, కూర సంతోష్ స్వామి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు దేవేందర్ కొండాపూర్ రాజు, నందకుమార్ కృష్ణమూర్తి, నరసయ్య, కుందన్ దేవరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బోడుప్పల్ సూరజ్ నగర్ లో ఘటన

బోడుప్పల్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): మేడ్చల్ జిల్లా మేడిపల్లి పిఎస్ పరిధి బోడుప్పల్ బొల్లిగూడెం లోని సూరజ్ నగర్ లో కోడిదల మహేంద్ర (27) అనే యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. కర్నూల్ కి చెందిన కోడిదల మహేంద్ (27), తండ్రి మద్దిలేటి, భార్య ఇద్దరు పిల్లలతో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బొల్లిగూడెం, సూరజ్ నగర్ లో నివాసం ఉంటూ బండల పని చేసుకుంటా జీవిస్తున్నారు. బొల్లిగూడెంలో ప్రహరితో ఉన్న స్థలంలో మహేందర్ అనుమానస్పదంగా మృతి చెంది ఉండటాన్నీ స్థానికులు గుర్తించి పోలీసులకు తెలియజేశారు. మృతుడు గత రెండు రోజులనుండి మద్యం సేవిస్తూ ఉన్నాడని స్థానికులు తెలియజేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీమ్ ద్వారా వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.

కేశవ మెమోరియల్ లో విద్యార్థుల ప్రతిజ్ఞ

మత్తుకు బానిసలు కావద్దని పోలీసుల అవగాహన

మేడిపల్లి, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): పిజ్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ లో గల కేశవ మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలలో మేడిపల్లి ఇన్స్పెక్టర్ ఆర్.గోవింద రెడ్డి, జె.తిరుపతి సబ్ ఇన్స్పెక్టర్ సిబ్బంది తో కలిసి డ్రగ్స్, మహిళా సంబంధిత సమస్యలు, సైబర్ క్రైమ్ నేరాలు, ట్రాఫిక్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. డ్రగ్స్ ను తీసుకోవద్దని, వాటికి బానిసలు కాకూడదని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిజిఎన్ఏబి డి.ఎస్.పి.రమేష్, ఇన్స్పెక్టర్ ప్రవీణ్, షీ టీమ్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏం చేస్తున్నట్టు..?

- బాగ్ అంబర్ పేట్ డిడి కాలనీలో ఆక్రమ నిర్మాణాల జోరు
- జి ప్లస్ టూ అనుమతిపై ఐదారంతస్తుల కమర్షియల్ భవనాల నిర్మాణం
- గృహప్రవేశాలకు ముస్తాబవుతున్న పట్టించుకోని జిహెచ్ఎంసి సర్కిల్

అంబర్ పేట, డిసెంబర్ 2 (నిఘా న్యూస్): జిహెచ్ఎంసి అంబర్ సర్కిల్ -16 పరిధిలోని బాగ్ అంబర్ పేట్ దుర్గా బాయ్ దేశ్ ముఖ్ (డిడి) కాలనీలో కొంతమంది బిల్డర్లు నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున ఆక్రమ నిర్మాణాలను చేపడుతున్న టౌన్ ప్లానింగ్,స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఈ కాలనీలోని నారాయణ హై స్కూల్ చుట్టుపక్కల, బి-లైన్ లో బిల్డర్లు జిహెచ్ఎంసి నిబంధనలను తుంగలో తొక్కి ఆక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. జి ప్లస్ రెండు లేదా మూడు అంతస్తులకు అనుమతి పొంది అదనంగా మరో అంతస్తు ఆపై పెంట్ హౌస్ లా నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. టిడిఆర్ లేకున్నప్పటికీ జిహెచ్ఎంసి సర్కిల్-16 అధికారులను బిల్డర్లు మేనేజ్ చేసి అదనపు అంతస్తులను నిర్మిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. నారాయణ హై స్కూల్ ఎదురుగా ఓ బిల్డర్ జి ప్లస్ -టూ పర్మిషన్ తీసుకొని అదనంగా మరో అంతస్తు ఆపై పెంట్ హౌస్ ను నిర్మిస్తున్నట్లు జిహెచ్ఎంసికి ఫిర్యాదులు అందాయి. అలాగే ఈ బిల్డర్ ఏ మాత్రం సెట్ బ్యాక్ లేకుండా రోడ్డుపైకి జరిగి భవనం తాలూకు గోడను నిర్మిస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. అదేవిధంగా నారాయణ హై స్కూల్ పక్కన మరో బిల్డర్ జి ప్లస్ త్రీ అనుమతి తీసుకుని టిడిఆర్ ఇంకా రానప్పటికీ జిహెచ్ఎంసి డీసీని, టౌన్ ప్లానింగ్ అధికారులను మేనేజ్ చేసి మరో అంతస్తు, ఆపై పెంట్ హౌస్ ను నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బి లైన్ లో మరో బిల్డర్ జిహెచ్ఎంసి నుంచి జి ప్లస్ టూ, టిడిఆర్ ద్వారా మరో అంతస్తుకు అనుమతి పొంది నిబంధన విరుద్ధంగా ఐదంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డిడి కాలనీలో కొనసాగుతున్న ఈ ఆక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం, జోనల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్న క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కొన్నింటికి మాత్రం అధికారులు నామ్ కే వాస్తేగా నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటున్నట్లు వారు విమర్శిస్తున్నారు. స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏం చేస్తున్నట్లు..? జిహెచ్ఎంసి పరిధిలో ఆక్రమ నిర్మాణాల కట్టడికి ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఆదిశగా పనిచేయడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడాది జోనల్ స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ టాస్క్ ఫోర్స్ టీమ్ సరిగా పని చేయకపోవడంతో అంబర్ పేట సర్కిల్లో ఆక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. కనీస అనుమతులు కూడా తీసుకోకుండా భవనాలు నిర్మిస్తున్నారని, అలాగే అనుమతి లేకుండా అదనపు అంతస్తులను నిర్మిస్తున్నారని పౌరుల నుండి ఫిర్యాదులు వస్తున్న స్పెషల్ టాస్క్ ఫోర్స్ స్పందించడం లేదనే విమర్శలున్నాయి. జోనల్ కమిషనర్ నేతృతంలో పనిచేసే ఈ టీంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్)నుండి ఇద్దరు ఇంజనీర్లు, ఎన్ఫోర్స్మెంట్ నుంచి ఒక అధికారి, సిబ్బంది ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు ఉండడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో పునాది స్థాయిలో మొదలైన ఆక్రమ నిర్మాణాలు గృహ ప్రవేశం వరకూ వెళ్తున్న జోనల్ స్థాయిలో అధికారులు మామూళ్లు తీసుకోవడం వల్లే క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

చౌటుప్పల్ లో సిపిఎం జిల్లా మహాసభలు

ఈనెల 15, 16, 17 వ తేదీలలో నిర్వహణ

చౌటుప్పల్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు చౌటుప్పల మున్సిపాలిటీలో డిసెంబర్ 15,16, 17 తేదీలలో నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ మహాసభల సందర్భంగా సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 15వ తేదీన జరిగే గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీని నిర్వహించారు. తదనంతరం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బూర్గు కృష్ణారెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ మండల కమిటీల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ఉద్యమాల పురిటినీళ్లు చౌటుప్పల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ మూడవ మహాసభ లో జిల్లాలో ఉన్నటువంటి ప్రజా సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని ఈ మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ జిల్లా నాయకులు బట్టుపల్లి అనురాధ ఎండి పాషా బండారు నరసింహ గంగాదేవి సైదులు చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ చీర్క సంజీవరెడ్డి బొజ్జ బాలయ్య దండ అరుణ్ కుమార్ పల్లె మధు కృష్ణ బత్తుల దాసు ఆకుల ధర్మయ్య అవ్వా రీ రామేశ్వరి ఎండి రేష్మ పల్లె రాజు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేసిన హ్యూమన్ రైట్ సభ్యులు

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్

షాద్ నగర్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): సాటి మానవులకు సేవ చేయడమే మా సంస్థ అభిమతమని సేవ చేయడంలో కలిగిన సంతృప్తి మరే దాంట్లో కలగదని నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ సుక్క డానియల్ అన్నారు. జాతీయ మానవ హక్కుల సేవా దినోత్సవం సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బీదలకు ఉచితంగా బెడ్ షీట్లు బ్లాంకెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సుమారు 500 మంది బీదలకు దుప్పట్లు, బెడ్ షీట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దోమలగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ సొంత ఖర్చుతో బీదలకు ఇలాంటి సేవలు చేయడం చాలా గొప్ప విషయమని నిర్వాహకులను కొనియాడారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ మానవ హక్కులను పరిరక్షించుకుందామని, మానవ హక్కుల ఉల్లంఘనకు ఎవరూ పాటుపడొద్దని, మేము చేసే సమాజ సేవకు అధికారులు, అనధికారులు, రాజకీయ నాయకులు సహకరించాలని అన్నారు.

కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కాసాల నాగరాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, జనరల్ సెక్రెటరీ జితేందర్ సింగ్ రాణా, రెబక్కా విశాల్, సికింద్రాబాద్ క్లబ్ మేనేజర్ శ్రీకాంతాచారి, మహిళా నాయకురాలు సుక్క ఆషాడానియల్, విశాల్ రెబ్బక, మేడ్చల్ అధ్యక్షులు అక్బరుద్దీన్, సత్యనారాయణ, యూత్ సభ్యులు శ్రీకాంత్, ఆది, తదితరులు పాల్గొన్నారు.

అవంతి కళాశాలలో యాంటీ ర్యాగింగ్ సమావేశం

ముఖ్య అతిథిగా ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధి గుంతపల్లి గ్రామంలోని అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో 2024 సంవత్సరంలో చేరిన విద్యార్థిని విద్యార్థులకు గురువారం యాంటీ ర్యాగింగ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బి.అంజిరెడ్డి గౌరవ అతిథులుగా సబ్ ఇన్స్పెక్టర్ లు కరుణాకర్ రెడ్డి, బద్యా నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సోదరీ, సోదర భవంతో మెలగాలని తల్లిదండ్రులకు ఒక ఆయువు పట్టులాగా ఉండాలని అన్నారు. డ్రగ్స్, సిగరెట్ లు, మత్తు పదార్థాలు వంటి వాటి జోలికి వెళ్లకుండా తల్లిదండ్రులకు చదివిన కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన అవంతి కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. కళాశాలలో ఎటువంటి ర్యాగింగ్ జరిగినా జరిగిందని తెలిసినా వెంటనే 100 నెంబర్ కి డయల్ చేస్తే వెంటనే పోలీసులు సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవంతి గ్రూప్ కళాశాల డైరెక్టర్ డా.జయప్రద, అవంతి కళాశాల ప్రిన్సిపాల్ లు డా.రామచంద్రారెడ్డి, డా.ఉమామహేశ్వరరావు, డా.అజ్మత్ హుస్సేన్, డా.బాలాజీ, అవంతి గ్రూప్ క్యాంపస్ ఇంచార్జ్ బోసు బాబు, పి ఆర్ ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సరఫరా, పట్టించుకోని అధికారులు

కాంగ్రెస్ నాయకుడు దీటి నర్సింలు

ముస్తాబాద్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల మేజర్ గ్రామపంచాయతీ ఈవో, ప్రత్యేక పాలనాధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని కాంగ్రెస్ నాయకుడు దీటి నర్సింలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంతంలో కలుషిత నీరు సరఫరా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నెలల తరబడి ప్రధాన గేట్ వాల్ తుప్పు పట్టడం, మురికి నీటితో కూడిన నీరు ప్రజలకు సరఫరా అవుతున్నదని అధికారులు నిర్లక్ష్యం వహించడం ఏంటని ప్రశ్నించారు. కలుషిత నీరు త్రాగి ప్రజల ప్రాణాలకు ఏమైనా పట్టించుకోరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ కేంద్రంలో తరచుగా పర్యటించి ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నాయో గుర్తించి సిబ్బందికి సంబంధిత అధికారులు పలు సూచనలు చేయాలన్నారు. తుప్పు పట్టిన గేట్ వాల్ తొలగించి, కొత్త గేట్ వాల్ ఏర్పాటు చేసి పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించి అనారోగ్యానికి గురి కాకుండాతగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం అంబర్ పేట్ ప్రేమ్ నగర్ కు చెందిన వంశీకి మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.

-అంబర్ పేట్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్):

భగవద్గీత కంఠస్థ పోటీల్లో...

రాజీవ్ హైస్కూల్ విద్యార్థికి బహుమతి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): స్థానిక గురవయ్య తోట వీధిలోని శ్రీరాజీవ్ హైస్కూల్ విద్యార్థిని నాలుగవ తరగతి జి.త్రిషిత శివ దర్శనానంద సరస్వతి మాతాజీ వారి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన భగవద్గీత మొదటి అధ్యాయం అర్జున విషాద యోగ పఠన పోటీలలో రాజీవ్ హైస్కూల్ పాఠశాల ప్రథమ స్థానం జోనల్ స్థాయి ప్రథమ స్థానం, తర్వాత రాష్ట్రస్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి త్రిషితకు రాష్ట్రస్థాయి ప్రథమ స్థానము లభించడం జరిగిందని కరస్పాండెంట్ ముక్కమల్ల సుధాకర్ తెలిపారు. రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం విద్యార్థికి శివ దర్శనానంత స్పిరిచ్యువల్ ట్రస్ట్ ప్రొద్దుటూరు వారు ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి పదివేల రూపాయల క్యాష్ ప్రైజ్, మెడల్ మాతాజీ చేతుల మీదుగా బహుకరించడం జరిగిందని వివరించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థిని పాఠశాల చైర్మన్ అనుమల వెంకట రాజేష్, హెడ్మాస్టర్ టెస్సి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

సీఎం కప్ పోటీలలో విజేతలకు బహుమతులు

బార్కస్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): బండ్లగూడ మండల్ స్పోర్ట్స్ అథారిటీ వారు నిర్వహించిన సీఎం కప్ ఆటల పోటీలలో మండలంలోని ప్రైవేట్, గవర్నమెంట్ పాఠశాలల తోపాటు మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో బార్కాస్ బాయ్స్ వన్ పాఠశాల విద్యార్థులు అత్యధిక నైపుణ్యాన్ని ప్రదర్శించి 24 మంది విద్యార్థులు గెలుపొంది జిల్లాస్థాయి పోటీలలో ఆడడానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల విద్యార్థులు చదువులలో రాణిస్తూ అలాగే క్రీడలలో కూడా రాణించాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులలో ఉత్సాహాన్ని పెంపొందిస్తూ ఆటలలో గెలుపును సాధించడానికి కోఆర్డినేటర్ శ్రీనివాస్ పిఈటి యాకుబ్ కృషి చేశారు.

మేడ్చల్ లో సిఎం కప్ టోర్నమెంట్ నిర్వహణ

మేడ్చల్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు సీఎం కప్ 2024 టోర్నమెంట్ ను మేడ్చల్ మండల స్థాయిలో క్రీడా పోటీలను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో వాలీబాల్, కబడ్డీ, కోకో, రన్నింగ్ పోటీలను నిర్వహించగా బండ మాదారం, లింగాపూర్, శ్రీరంగవరం గ్రామాలు విజేతగా నిలిచాయి. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో,ఎంఈఓ, ఎంపీ ఓ, ప్రధానోపాధ్యాయులు, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

వ్యాధి నిర్ధారణ పరీక్షలతో.. నాణ్యమైన వైద్య సేవలు

ప్రభుత్వ పాథాలజిస్ట్ డాక్టర్.టి.శ్వేత

హైదరాబాద్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు అవసరం మేరకు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వ్యాధి నిర్ధారణ పరీక్షల విభాగపు అధికారిణి పాథాలాజిస్ట్ డాక్టర్ టి.శ్వేత వెల్లడించారు. వైద్య చికిత్సలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు ముఖ్యపాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. నగరంలోని అమీర్ పేట్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్, ఆర్.ఎం.ఓ డాక్టర్ వినాయక్ రావ్ ఆధ్వర్యంలో వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు వివిధ విభాగాల వైద్య నిపుణులు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారు. పాథాలాజిస్ట్ డాక్టర్ టి.శ్వేత సమక్షంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ జ్వర లక్షణాలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు అవసరం మేరకు వ్యాధి నిర్ధారణ పరీక్షల విభాగంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, సంబంధిత వైద్య నిపుణులకు ఫలితాలు అందించడం జరుగుతుందని, ల్యాబ్ ఫలితాల ప్రకారం నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. రక్త నమూనాలు, మూత్ర నమూనాలు సేకరించి, పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జ్వర లక్షణాలతో ఉన్న చిన్నారులకు సైతం చిన్నారుల తల్లి తండ్రులు చిన్నారులకు ఆసుపత్రికి తీసుకుని వస్తే జ్వర లక్షణాల స్థితిని పరిశీలించి, పచ్చకామెర్ల, తదితర అనారోగ్య లక్షణాలు ఉన్న చిన్నారులకు అవసరం మేరకు సంబంధిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, ఫలితాలను బట్టి చిన్నారుల వైద్య నిపుణులు చిన్నారులకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. డెంగ్యూ, టైఫాయిడ్, లివర్, కిడ్నీ, థైరాయిడ్, మూత్ర ఇన్ఫెక్షన్,

తదితర అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు రక్తనమునాలను సేకరించి, తెలంగాణ వ్యాధి నిర్ధారణ పరీక్షల హబ్ నారాయణగూడకు పంపించడం జరుగుతుందని, ఫలితాల ఆధారంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, ఫలితాల ఆధారంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. కావున ప్రజలు జ్వర లక్షణాలు, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు సందర్శించి, డాక్టర్లను సంప్రదించి, డాక్టర్ల సలహా మేరకు, వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్య సేవలు పొంది ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై.. అఖిలపక్ష నేతలతో ఆర్డీఓ భేటీ

వేములవాడ, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): వేములవాడ అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో, వేములవాడ నియోజకవర్గం అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఎస్.రాజేశ్వర్ వేములవాడ ఆర్డీఓ సమావేశాన్ని నిర్వహించి,ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు కార్యక్రమంపై నియోజకవర్గం స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు ఈనెల 9న ముగిసిందని, ఇప్పటి వరకు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా పట్టభద్రులు,టీచర్స్ నమోదు చేసుకున్న వారి ఓటరు జాబితా డిసెంబర్ 30 న ప్రకటించబడునని ఆర్డీఓ తెలిపారు. అలాగే స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు తుది జాబితా జనవరి నెల 6న ప్రకటించడం జరుగునన్నారు.మళ్ళీ జనవరి 6న తదుపరి స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు కార్యక్రమము జరుగునని ఆర్డీఓ తెలిపారు. ఇట్టి సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వి.నిత్యానందరావు కాంగ్రెస్, పోలాస నరేందర్ బి.ఆర్.ఎస్, పిన్నింటి హన్మాండ్లు బి.జే.పి, సిహెచ్.రామస్వామి గౌడ్ టిడిపి పార్టీల నేతలతో పాటుగా వేములవాడ ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల క్రమబద్ధీకరణకు కృషి

పిఆర్ టియు జిల్లా అధ్యక్షులు బోయినిపల్లి ఆనందరావు

జగిత్యాల, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు విశిష్ట సేవలు అందిస్తున్న సమగ్ర శిక్ష వివిధ విభాగాల ఉద్యోగుల క్రమబద్ధీకరణకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు బోయినిపల్లి ఆనందరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి వ్యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా గౌరవాధ్యక్షులు ఏ.సూర్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు గంగరాజం, రవిందర్, ఎ.విఠలయ్య కె.అంజయ్య, మీసా అహ్మద్, టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోగ రమేష్, జిల్లా అధ్యక్షుడు రాంచంద్రం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాపాల రాజు తదితరులు గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు తమ మద్దతు ప్రకటించారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగుల న్యాయ బద్ధమైన రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేసే వరకు తమ పోరాట పటిమ కోనసాగిస్తామని ఐకాస నాయకులు పేర్కొన్నారు. కాగా సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు తమతమ సంఘాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లి, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా తమ వంతు కృషి చేస్తామని వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు.

పాఠశాల ఆవరణలో వ్యాపార సముదాయం

బోడుప్పల్ మేయర్ కు ఫిర్యాదు చేసిన ఏఐఎస్ఎఫ్

బోడుప్పల్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న విద్యాజ్యోతి పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న దుకాణాలను ఆపాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అన్వర్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. బోడుప్పల్ నుండి చెంగిచెర్ల వెళ్లే ప్రధాన రహదారి యందు, పాత చెంగిచెర్ల గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న విద్యాజ్యోతి పాఠశాల ఆవరణలో దుకాణ సముదాయాలను నిర్మిస్తున్నారు. వీటిని ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు పడుతూ అలాగే వారి చదువుకు ఆటంకం కలుగుతున్నది. విద్యార్థులు చదువుకునే పాఠశాల యందు ఎటువంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకునే వాటికి అనుమతి ఇవ్వకూడదు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే వాటి నిర్మాణాన్ని ఆపివేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

సత్యనారాయణ స్వామి ఆలయ చైర్మన్ పై విచారణ

రామంతపూర్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): రామంతపూర్ డివిజన్ ఇందిరానగర్ లోని శ్రీ రమా సత్యనారాయణ స్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ కోట్ల నరసింహారెడ్డి పై వచ్చిన ఆరోపణలపై దేవాదాయ శాఖ అధికారులు గురువారం విచారణ చేపట్టారు. గత నవంబర్ 24వ తేదీ అయ్యప్ప భక్తులకు ఆలయ ట్రస్ట్ చైర్మన్ కోట్ల నరసింహారెడ్డి పై వాగ్వాదంజరిగింది. అయ్యప్ప స్వాములు ఈ విషయమై దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. తనను స్వాములు నిర్బంధించారని నరసింహారెడ్డి, మద్యం సేవించి దుర్భాషలాలారని అయ్యప్ప స్వాములు ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఇరువురు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. చైర్మన్ చేస్తున్న అక్రమాల గురించి అధికారులకు వివరించారు. భక్తుల నుంచి పూర్తి వివరాలను సేకరించిన దేవాదాయ శాఖ అధికారులు ఎండోమెంట్ శాఖ కమిషనర్ కు అందజేస్తామని తెలిపారు. విచారణ సభ్యులుగా ఎండోమెంట్ జిల్లా అధికారి శేఖర్, ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, సూపరిండెంట్ మోహన్ సెక్టార్ ఎస్ఐ మధు, ఈవోలు భాగ్యలక్ష్మి, విజయభారతి లు పాల్గొన్నారు.

మహా పడిపూజతో చేసిన తప్పుల నుండి విముక్తి

చౌటుప్పల్ లో అయ్యప్ప భక్తుల మహా పడిపూజ

చౌటుప్పల్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప పదునెట్టంబడి మహా పడిపూజను దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురు స్వామి కరుణశ్రీ రెడ్డి కుమార్తెలు సాత్వికరెడ్డి, శ్రీజారెడ్డి నిర్వహించారు. ఈ మహా పడిపూజను బొబ్బిళ్ళ మురళి గురుస్వామి నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మాట్లాడుతూ శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి వారి పదునెట్టాంబడి పూజ నిర్వహిస్తే భక్తులు తెలిసి తెలియక చేసిన తప్పు ఒప్పులను నుండి మానవుడు ఆ స్వామి దయతో విముక్తి పొందుతారు. ఆ తర్వాత దైవ మార్గంలో నడుస్తూ ప్రజల పట్ల ప్రతి జీవి పట్ల ప్రేమానురాగాలు అందిస్తూ మళ్లీ తప్పులు చేయకుండా జీవనం గడపాలని కోరారు. మహా పడిపూజ చేసిన దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప మాల వలన మనకు ఎన్నో ఆదర్శ భావాలు ఏర్పడతాయి. కులాలకు అతీతంగా ప్రతి వ్యక్తిని అయ్యప్పస్వామి అని సంబోధిస్తూ స్వామి అని పిలిచి అయ్యప్పస్వామి నామం శరణమయ్యప్ప అని నామస్మరణ చేస్తూ ఉంటే మన శరీరంలో అదో మధురానుభూతి కలుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి

భాస్కర్ 18 వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ, గురుస్వామి గురుస్వామి గురుస్వాములు తుర్పటి శంకర్ చింతల సాయిలు ఉప్పు ఆంజనేయులు అంతటి రాము గౌడ్ సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ కుంటల శశికాంత్ బోరెం రాజశేఖర్ రెడ్డి గుత్తికొండ సుధీర్ కుమార్ కిలారి వెంకటరమణ ఉస్కగుల నాగరాజుగౌడ్ బొడ్డు రాజేందర్ రెడ్డి రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చెప్పులు బూట్లను దొంగలిస్తున్న దంపతుల అరెస్టు

రామంతపూర్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): రామంతపూర్ లో ఓ వింత దొంగలను ఉప్పల్ పోలీసులకు స్థానికులు పట్టించారు. ఇప్పటి వరకు ఇంట్లో నుంచి నగలు, డబ్బులు, బైక్, సెల్ ఫోన్లు ఎత్తుకెళ్లే దొంగలను చూశాం. కానీ ఇంటిగేటు బయట విడిచిన చెప్పులను, బూట్లను ఎత్తుకెళ్లే దొంగలను ఎప్పుడైనా చూశారా. రామంతపూర్ వాసవి నగర్ లో ఉండే టీ.మల్లేష్, రేణుక దంపతులు గత కొంత కాలంగా ఇళ్లల్లో ఖరీదైన చెప్పులు దొంగతనం చేస్తున్నారు. చుట్టుపక్కల కాలనీ వాసులు ఇళ్లల్లో గత కొన్ని రోజులుగా చెప్పులు, షూలు మాయమవుతుండడం అనుమానం కలిగింది. ఏలాగైనా పట్టుకోవాలని మూడు రోజులుగా స్థానికులు నిఘా పెంచారు. సీసీ ఫుటేజీల్లో దొరికిన ఆధారంగా వాసవి నగర్ లోని బుధవారం రాత్రి మల్లేష్ ఇంట్లోకి వెళ్లి చూడగా గుట్టలు గుట్టలుగా చెప్పులు, షూష్ లు దర్శనమిచ్చాయి. సుమారు 50 ఇళ్లల్లో వీరు దొంగతనాలకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. వారిని పట్టుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించారు.దొంగిలించిన చెప్పులను బూట్లను ఎర్రగడ్డ మార్కెట్లో రూ.100, 200లకు అమ్ముకుంటున్నట్లు గుర్తించారు.

సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రధానం

వలిగొండ, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): వలిగొండ మండల పరిధిలో గల పాఠశాలల విద్యార్థులకు గత వారం రోజులుగా శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ ఆటల పోటీలను వలిగొండ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సీఎం కప్ ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతులు పొందిన వారికి మండల తహసిల్దార్ పి. శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎస్సై యుగంధర్ గౌడ్ విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యతో పాటు ఆటలు వలన విద్యార్థిని విద్యార్థులకు మానసిక ఉల్లాసం పాటు శారీరక దృఢత్వం కలుగునని విద్యార్థులు వివిధ ఆటల్లో రాణించి అదేవిధంగా చదువులో రాణించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నాగేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు స్వామిరాజ్, ఐలయ్య, మల్లేశం, నాగరాణి, గంజి రాంప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ స్కూల్ లో ఘనంగా క్రీడా దినోత్సవం

హైదరాబాద్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ 44వ వార్షిక క్రీడా దినోత్సవం స్కూల్ క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మేజర్ జనరల్ రాజేష్ కుంద్రా(రిటైర్డ్) స్కూల్ డైరెక్టర్ మణికొండ ప్రార్థనతో కలసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా జ్యోతిని వెలిగించి, అనంతరం క్రీడా పతాకాన్ని ఎగురవేశారు. సీబీఎస్ఇ విద్యార్థులచే 'నమో నమో నమో శంకర' నృత్యం, ఎస్ఎస్సి విద్యార్థులచే యోగా, కరాటే ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఓయూ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ, డీన్ సీనియర్ ప్రొ.రాజేష్ కుమార్, సీబీఐటీ మాజీ ప్రిన్సిపల్, డైరెక్టర్ డా.ఐ.రామచంద్రారెడ్డి, మేనేజర్ మైఖల్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

శ్రీవారి సేవలో ఎమ్మెల్యే వీర్లపల్లి

షాద్ నగర్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): కలియుగ దైవం ఏడుకొండల స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన అభిమానులు తరించారు. గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి నిజరూప దర్శనాన్ని చేసుకున్నారు. తిరుపతి వెంకన్న స్వామి సన్నిధిలో వీర్లపల్లి శంకర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు అభిమానులు రాయికల్ శ్రీనివాస్, తుపాకుల శేఖర్, కావలి కృష్ణ, పసుల బుచ్చయ్య, లింగారెడ్డి గూడ అశోక్, అంబటి అంజి యాదవ్, కింది భాయ్ రవికుమార్, దేవగిరి నవీన్, బుడ్డ నరసింహ, నెర్రూ నాయక్, మంకాల శ్రీశైలం, ఆగిరి శేఖర్, నందిగామ శేఖర్, రాణా ప్రతాప్, రాజు,

కిట్టు, శ్రీశైలం, సందీప్, మహేష్, వంశీ, పి ఎ శ్రీనివాస్, బుచ్చయ్య, శీను, తదితరులు ఎమ్మెల్యే వెంట ఏడుకొండల స్వామి దర్శనాన్ని చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే ప్రోటోకాల్ దర్శనంతో పాటు ఆయనను వెంకన్న సన్నిధిలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ దర్శనం అనంతరం మాట్లాడుతూ ఏడుకొండల స్వామిని దర్శించుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కార్యకర్తలు అభిమానులతో కలిసి వెంకన్న స్వామి మొక్కుబడి ఉన్నందుకు వారి వెంట వచ్చి స్వామిని దర్శించుకున్నట్టు తెలిపారు.

గ్రూప్ 2 పరీక్షలకు ఏర్పాట్లు: కలెక్టర్

ములుగు, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన గ్రూప్ 2 పరీక్షలు ఈనెల 15, 16 తేదీలలో జరగనుండగా జిల్లాలో ఇట్టి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని,పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు ఉదయం 8:30, మధ్యాహ్నం 1:30 గంటల లోపు కేంద్రాలలో ఉండేలా చూసుకోవాలన్నారు. నిర్దేశిత సమయం తర్వాత విద్యార్థులకు పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. విద్యార్థులు బ్లాక్, బ్లూ బాల్ పాయింట్ పెన్ను, పెన్సిల్ మాత్రమే వాడాలని, హాల్ టికెట్, దానిపై అతికించిన ఫోటో, ప్రభుత్వం జారీ చేసిన ఒరిజినల్ ఫోటో కార్డులు మాత్రమే పరీక్ష కేంద్రాలకు తీసుకు వెళ్లాలని తెలియజేస్తూ అభ్యర్థుల కోసం తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని టీఎస్ ఆర్టిసి ఎండిని కోరమని, జిల్లాలో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్ శాఖకు తెలియజేశామని జిల్లా కలెక్టర్ అన్నారు.

స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ప్రొబేషనరీ ఐపీఎస్

- డ్రంక్ అండ్ డ్రైవ్ లో 18 మంది పట్టుబడగా,
- సరైన పత్రాలు లేని 54 వాహనాలు సీజ్

కరీంనగర్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): కరీంనగర్ టౌన్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో రాత్రి సమయంలో, ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా నగరంలోని పలు చోట్ల ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు. వాహనతనీఖీల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలు , మైనర్ డ్రైవింగ్, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించామన్నారు. ఈ తనిఖీల్లో 54 వాహనాలను సీజ్ చేయగా, 18 మంది పై మద్యం తాగి వాహనం నడిపిన వారు పట్టుబడ్డారు. అంతేకాకుండా పోర్టుబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ను ఉపయోగించి అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేశారు. నార్కోటిక్, డ్రగ్ సబ్ స్టాన్స్ గుర్తించుటలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన పోలీస్ జాగిలం లియోతో పలు వాహనాలు , బస్ స్టాండ్ లోని కార్గో సర్వీస్ లో గల పార్సెల్ లు మొదలగు చోట్ల తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏసీపీలు గోపతి నరేందర్, మాధవి లతో పాటు టౌన్ డివిజన్ లోని వన్, టూ, త్రి టౌన్ ల ఇన్స్పెక్టర్లైన కోటేశ్వర్, విజయ్ కుమార్, జాన్ రెడ్డి లతో పటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా గోపా ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ దాచారం మండలం ఇల్లంతకుంటలో 10వ తరగతి విద్యార్థులకు ఉచితముగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్ టౌన్ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్ జిల్లా ట్రెజరర్ బాలా గౌడ్ నాగరాజు మహేష్ ముత్తయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నిధులతో రహదారికి మరమ్మతులు

వలిగొండ, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామం నుండి పొద్దుటూరుకి వెళ్లే రోడ్డు అదేవిధంగా లింగరాజుపల్లి చెరువు వద్దకు వెళ్లి మట్టి రోడ్డు గుంతల మాయమై ఉండడం వల్ల అక్కడి వెళ్లి రైతులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నందున కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడిగ నరసింహ గ్రామ ప్రజలు తదితరులు భువ నగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అడగగా వెంటనే అతని నిధుల నుండి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసాడు. ఇట్టి గుంతలమైన రోడ్డు మరమ్మతు పనులను గురువారం గ్రామ శాఖ అధ్యక్షుడు బొడిగే నరసింహ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అడగగానే మన గ్రామానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాలుగు లక్షల నిధులు మంజూరు చేయడం వల్ల రోడ్డు బాగు చేయడం జరుగుతుందని ఈ రోడ్డు బాగు చేయడానికి సహకరించిన ఎమ్మెల్యేకి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడిగె మైసయ్య గంధమల్ల గోపాల్, గంధ మల్ల నరసింహ, నీళ్ల పాండు, గంగాదారి యాదయ్య, మునుకుంట్ల ఎల్లయ్య, నీళ్ల శీను, బొడిగె వెంకటేశం, పెద్దగోని రాజు, పాముకుంట్ల భాస్కర్, బొడ్డుపల్లి మహేష్, గంగాధరి నరసింహ, బొడిగె రాములు, కదిలేని రాజయ్య, బొడిగె అంజయ్య, గంగాదారి కిష్టయ్య, బొడిగె సాంబయ్య, గంగాదారి నత్యనారాయణ, మునుకుంట్ల మల్లేశం, పెద్దగోని నరసింహ, సొట కిరణ్, బండిగారి విశాల్, లోడే మహేష్,ఎర్ర మహేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని గ్రామ పంచాయతీలలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై రాజకీయ పార్టీలతో గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి పార్టీల ప్రతినిధులతో చర్చించి వారి అభిప్రాయాలు సేకరించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, ఎంపీడీవో శ్రీవాణి, పిఆర్ ఏఈ జి.ఇంద్రసేన రెడ్డి, ఎంపీఓ మధుసూదానా చారి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

-అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్):

గీతాంజలి స్కూల్ వార్షికోత్సవానికి.. పూర్వ విద్యార్థులకు ఆహ్వానం

హైదరాబాద్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): నగరంలోని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తన 40వ వార్షికోత్సవాన్ని త్వరలో జరుపనున్నట్లు గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఎండీ జైకరణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంబరాలకు పాఠశాల పూర్వ విద్యార్థులందరినీ ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అసోసియేట్ డైరెక్టర్ మాధవి చంద్ర మాట్లాడుతూ వేడుకల కోసం నమోదు చేసుకోవడానికి, పూర్వ విద్యార్థులు గీతాంజలి పూర్వ విద్యార్థుల పోర్టల్‌ను సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కార్తీక్ రమణ, అత్యంత సీనియర్ పూర్వవిద్యార్థి, అలుమ్ని కమిటీ మాజీ అధ్యక్షుడు సుయోధన్ తదితరులు పాల్గొని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకురాలు డా.గీతా కరణ్‌ను పరిచయం చేశారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ

కూకట్ పల్లి, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): ఫతేనగర్ లోని శ్రీ కన్యకాపరమేశ్వరి నగరేశ్వర అయ్యప్ప దేవస్థానం నందు 24వ అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం గురువారం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి భజన కార్యమంలో పెద్ద సంఖ్యలో స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి మహామంత్ర పారాయణం ఆలపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ శివపురం రామయోగి, మన్నెం నాగేందర్, రమణ గురుస్వామి, మూర్తి గురుస్వామి, ఉపేందర్ గురుస్వామి, ఆర్.కె గురుస్వామి, వాసు స్వామి, చిన్న స్వామి, సంతోష్ స్వామి, నాగరాజు స్వామి, సుబ్బయ్య స్వామి, సత్యం స్వామి, సోమేశ్ స్వామి, ఏడుకొండలు స్వామి, నాగేశ్వరరావు స్వామి తదితరులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులు రోడ్డుకు దూరంగా విక్రయించాలి

మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు

పెబ్బేరు, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): చిరు వ్యాపారులు పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చౌరస్తాలో రహదారిపై విక్రయించకుండా రోడ్డుకు దూరంగా విక్రయించాలని పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు వ్యాపారస్తులకు సూచనలు చేశారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి గురువారం కూరగాయల వ్యాపారులతో మాట్లాడారు.రోడ్డుపైన వ్యాపారస్తులు పండ్లు కూరగాయలు ఇతర వస్తువులు పెట్టుకోవడం వల్ల వాహనదారులకు ప్రయాణికులకు పాదాచార్లకు ఇబ్బందికరంగా ఉంటుందని రోడ్డుకు దూరంగా పెట్టుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగిందని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్న ఆలయంలో గీతా జయంతి ఉత్సవాలు

వేములవాడ, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మూడవ (చివరి) రోజు గీతా జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం స్వామివారికి మాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలను అర్చకుల వేదమంత్రాలతో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో సంస్కృత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సంపూర్ణ భగవద్గీత పారాయణం, గీతోపదేశం చేశారు.

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన జవహర్ నగర్

జవహర్ నగర్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కెసిఆర్ కూరగాయల మార్కెట్ పక్కన జమాల్పూర్ నవీన్ గురుస్వామి 18 మెట్ల మహా పడిపూజ హరిహరన్ గురుస్వామి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. అయ్యప్ప మహా పడిపూజలో మొదటగా గణపతి హెూమం, కలశపూజ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పూజ, శ్రీ అయ్యప్ప స్వామి ఊరేగింపు, అయ్యప్ప అలంకరణ, అయ్యప్ప స్వామి పూజ అయ్యప్ప స్వాముల శరణు ఘోష నినాదాలతో నడుమశ్రీ శ్రీ అయ్యప్ప అభిషేకం ,మహా పడిపూజ జరిగింది.శబరిమల లో ఉన్న అయ్యప్ప స్వామి ఇక్కడనే కొలువుదీరి జవహర్ నగర్ ప్రజలకు అష్ట ఆయురారోగ్యాలను అభయ హస్తంతో ప్రసాదిస్తున్నట్లుగా అనిపించిందని భక్తులు వాపోయారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీపీసీ రాష్ట్ర నాయకులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి చల్లని చూపు మన జవహర్ నగర్ పై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అయ్యప్ప భక్తులకు అన్నదాన ప్రభువు జమాల్పూర్ నవీన్ అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి కోటేష్.గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గూప్త, కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ కార్పొరేటర్లు బింగి,లావణ్య సతీష్ గౌడ్, గొడుగు వేణు, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ టిఆర్ఎస్ పార్టీ. అధ్యక్షులు భాషవాని కొండల్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి, రెడ్డి శెట్టి మహేష్, పారిశ్రామికవేత్త శైలేష్ యాదవ్, పి.వి.యమ్ బ్రదర్స్ రమేష్ గురుస్వామి, శ్రీను గురు స్వామి, జగన్ గురు స్వామి, సిద్దేశ్వర గురుస్వామి,జర్నలిస్ట్ శ్రావణ్ గురుస్వామి, శ్రీమన్ గురుస్వామి, చెన్నారెడ్డి గురుస్వామి, రాజశేఖర్ గురుస్వామి, జవహర్ నగర్ గురు స్వాములు, కన్నె స్వాములు, కత్తిస్వాములు, ఘంట స్వాములు, పాల్గొనగా జడల రమేష్ భజన బృందం పాటలు భక్తులను ఎంతగానో అలరించాయి.

చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠా అరెస్ట్?

వివరాలను వెల్లడించిన ఎస్ఐ లక్ష్మీ భార్గవి

మధిర, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): చిల్లర దుకాణాలు,బైక్ ఆటోలను టార్గెట్ చేసుకొని తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి అరెస్టు చేసి రిమాండ్?కి తరలించారు. ఈ మేరకు గురువారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మీడియాకు వివరాలను ఎస్ ఐ లక్ష్మీ భార్గవి వెల్లడించారు. 12-12-24 ఉదయం 11 గంటల సమయంలో మధిర మండలం పరిధి కిష్టాపురం వద్ద నేను(ఎస్ఐ లక్ష్మీ భార్గవి)పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక ముగ్గురు ఆటోలో మధిర వైపు నుండి వైరా వైపుకు వెళుతూ పోలీసులు చూసి ఆటోను వెనక్కి తిప్పి పారిపోతుండగా వారిని పట్టుకొని విచారించగా ఆంధ్రప్రదేశ్?లోని గంపలగూడెం మండలం తునికిపాడు గ్రామానికి చెందిన నల్లబోతుల రాజేష్, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా మధిర పట్టణానికి చెందిన యాసారపు రవికుమార్, ఖమ్మం జిల్లా మధిర మండలం నాగరపుపాడు గ్రామానికి చెందిన తోక వెంకటేష్ లు మధిరకు చెందిన వేముల వెంకటేష్ తో కలిసి మధిర మండల పరిధి సిరిపురం,ఖమ్మంలో ఈ ముగ్గురు మరో స్నేహితుడితో కలిసి తాళం వేసిన చిల్లర దుకాణాలను, మోటార్ సైకిల్ ఆటో లను తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడేవారని విచారణలో వెల్లడైనట్లు ఎస్ఐ లక్ష్మీ భార్గవి చెప్పారు. చోరీ చేయగా వచ్చిన సొమ్మును జల్సాలకు, విలాసాలకు వెచ్చించేవారని తెలిపారు. నిందితుల నుంచి ఒక ఆటో,ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని నిందితుల్ని రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

ఊట్లవారిపల్లి రైల్వే బ్రిడ్జి కింద వరద ప్రవాహం

వరద ప్రవాహాన్ని పరిశీలించిన పాకాల సిఐ మద్దయ్య చారి

చంద్రగిరి, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీ ఊట్లవారిపల్లి సమీపంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి కింద రాత్రి నుండి కురిసిన వర్షానికి గురువారం సాయంత్రం వరద ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్నది. వరద ప్రవాహాన్ని పాకాల సీఐ మద్దయ్యాచారి సిబ్బందితో కలిసి పరిశీలించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాత్రి నుండి కురిసిన వర్షానికి పాకాల మండలంలో వంకలు,వాగులు పొంగిపొర్లి పారి చెరువులు నిండి జల కళతో సంతరించుకున్నాయి.

రాజ్యాంగం చించివేసిన దోషిని శిక్షించాలి

వలిగొండ, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య మాట్లాడుతూ మహారాష్ట్రలోని పర్భాని లో ఓ దుండగుడు అంబేద్కర్ విగ్రహం ముందు రాజ్యాంగాన్ని చించిన దుండగున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

హ్యూమన్ రైట్స్ మండల చైర్మెన్ గా శ్రీనివాస్

ధర్మపురి, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రానికి చెందిన మామిడి శెట్టి శ్రీనివాస్ ను సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ధర్మారం మండల చైర్మెన్ గా నియమితులయ్యారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జాతీయ చైర్మన్ డా.కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని తెలంగాణా సారస్వత పరిషత్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలిపారు. పలు సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న సందర్భంగా అతనిని గౌరవిస్తూ సంస్థ మండల ప్రతినిధి చైర్మన్ గా నియామక పత్రంతో పాటు,ఐడి కార్డ్ పంపారు.ప్రస్తుతం శ్రీనివాస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ గెస్ట్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తూ,మిగిత సమయంలో క్లబ్ సభ్యుల ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈమధ్య యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా,చెడు మార్గంలో వెళ్లకుండా యువతి, యువకులు,దివ్యాంగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించే విధంగా జాబ్ మేళాను నిర్వహించి యువతను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ జాతీయ చైర్మన్ డా.కొప్పుల విజయ్ కుమార్,సహకారం అందించిన పలు జిల్లాల మండలాల చైర్మన్ లకు,ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడల్లో తెలంగాణను నెంబర్ వన్ చేస్తాం

మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణిత

దమ్మాయిగూడ, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పట్టనాల నుంచి ప్రపంచానికి విజేతల రూపకల్పన తెలంగాణ నెంబర్ వన్ క్రీడా రాష్ట్రంగా మలిచేందుకు చేస్తున్న కృషిలో మనమందరం భాగస్వాములు కావాల్సిందిగా పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు దమ్మాయిగూడా మున్సిపాలిటీలోని శ్రీ చైతన్య స్కూల్లో సీఎం కప్ 20 24 క్రీడలు. ఈ క్రీడల్లో భాగంగా వాలీబాల్, కబాడీ,ఖో ఖో, రన్నింగ్, యోగ ఆడించడం జరిగింది. దమ్మాయిగూడ నుంచి వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో భాగంగా గురువారం ఫైనల్స్ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడల్లో ఆడిన విద్యార్థిని, విద్యార్థులకు గురువారం చైర్ పర్సన్ వసుపతి ప్రణిత చేతుల మీదుగా విజేతలకు బహుమతులు బహుకరించడం జరిగింది. అనంతరం పీ ఈ టి టీచర్స్ కు సన్మానం చేయడం జరిగింది. గెలుపొందిన విజేతలు కబడ్డీ పోటి విజేతలు బాలికలు మొదటి బహుమతి పల్లవి స్కూల్ రెండవ బహుమతి శ్రీ చైతన్య స్కూల్ కో కో పోటి విజేతలు బాలికలు మొదటి బహుమతి పల్లవి స్కూల్ రెండవ బహుమతి సెంట్ ఆంటోని స్కూల్,కబడ్డీ పోటి విజేతలు బాలురు మొదటి బహుమతి శ్రీ చైతన్య స్కూల్ " రెండవ బహుమతి పుడమి స్కూల్, కో కో పోటి విజేతలు బాలురు మొదటి బహుమతి " పుడమి స్కూల్ " రెండవ బహుమతి "శ్రీ చైతన్య స్కూల్", వాలి బాల్ పోటి విజేతలు బాలురు మొదటి బహుమతి సెంట్ ఆంటోని స్కూల్ రెండవ బహుమతి శ్రీశ్రీ చైతన్య స్కూల్, రన్నింగ్ పోటి విజేతలు బాలికలు మొదటి బహుమతి పల్లవి స్కూల్ నుండి సాహితి రెండవ బహుమతి సెంట్ ఆంటోని స్కూల్ నుండి శన్ముకి, రన్నింగ్ పోటి విజేతలు బాలురు మొదటి బహుమతి సెంట్ ఆంటోని స్కూల్ నుండి విజయ్, రెండవ బహుమతి శ్రీ చైతన్య స్కూల్ నుండి అతిష్ ఈ కార్యక్రమాలలో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి, కౌన్సిలర్లు వసుపతి రమేష్, రామారం శ్రీహరి గౌడ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, టీచర్స్, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడీది రైతు వ్యతిరేక ప్రభుత్వం

- ప్రభుత్వ వైఖరితో సంక్షోభంలోకి సాగు
- రైతు సంఘం సమావేశంలో బాగం హేమంతరావు

ఖమ్మం, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): కార్పొరేట్లకు వత్తాసు పలుకుతున్న మోడీ సర్కారైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. వ్యవసాయ రంగం రోజు రోజుకు సంక్షోభంలోకి కూరుకుపోతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మంజిల్లా సమితి సమావేశం గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ,మోడీ ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపుతుందని కనీస మద్దతు ధరల హామీ చట్టాన్ని అమలుచేయడం లేదన్నారు. ఇప్పటికైనా కనీస మద్దతు ధరలు క్షేత్ర స్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని మరింత నిర్వీర్యం చేసి వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ల పరం చేసేందుకు మోడీ సర్కార్ ప్రయత్నిస్తుందన్నారు. రైతాంగ ఉద్యమం సందర్భంగా నల్ల చట్టాలను ఉపసంహరించుకుంటామని చెప్పినప్పటికీ ఆ దిశగా మోడీ ప్రభుత్వం పని చేయకుండా ఆ చట్టాలను దొడ్డి దారిన అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. రైతాంగ చట్టాల వల్ల వ్యవసాయ రంగం నష్టపోతుందని తెలిసినా మోడీ సర్కార్ పట్టించుకోవడం లేదని హేమంతరావు తెలిపారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోవడం వల్ల గ్రామీణ ప్రాంత పేదరికం పెరిగిపోతుందని ఆయన తెలిపారు.రైతాంగ ఉద్యమంపై భాష్పవాయువు ప్రయోగం, లాఠీ ఛార్జీలు చేస్తున్నారని ఇందుకు మోడీ సర్కార్ తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీకి సంబంధించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రెండు లక్షల రుణమాఫీకి సంబంధించి ఎటువంటి షరతులు లేకుండా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న నూరుశాతం రుణమాఫీ జరగలేదన్నారు. లక్షలాది మంది రైతులు రుణమాఫీపై ఎన్నో ఆశలు పెంచుకున్నారని దానిని అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. చనిపోయిన వారికి, పట్టాదారు పాసుపుస్తకాలు లేని వారికి, సాంకేతికంగా ఇబ్బందులు ఉన్న –వారికి రెండు లక్షల లోపు రుణమాఫీ కూడా అమలు కాలేదన్నారు. రెండు లక్షల పైన రుణం కలిగిన రైతులకు ఖాతాల్లో రెండు లక్షలు జమ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, రైతుభరోసాను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16న రైతు సంఘం ఆధ్వర్యంలో అన్ని మండల కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, మందడపు రాణి, పుచ్చకాయల సుధాకర్, బానోత్ రాంకోటి, బాగం ప్రసాద్,పదిమల వెంకటనర్సయ్య,మార్గం శ్రీనివాసరావు, కట్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో సీఎం కప్ విజేతలకు బహుమతులు

నాగారం, డిసెంబర్ 13 (నిఘా న్యూస్): నాగారం పురపాలక సంఘ పరిధిలో సెరినిటీ స్కూల్ గ్రౌండ్ లో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి గురువారం సీఎం కప్ –2024 విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో ప్రావీణ్యం పొందుతూ అన్ని ఆటాపోటీలలో ముందుండాలని, ఓడిపోయం అనీ ఎవరు కూడ బాధపడకుండా ప్రయత్నమే లక్షణంగా ముందుకు సాగుతూ గెలుపు వైపు పరిగెత్తాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి,15వ వార్డ్ కౌన్సిలర్ ఎం. వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన హెచ్ఎం రాములు, నాగారం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ముప్పు శ్రీనివాస్ రెడ్డి, వివిధ స్కూల్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, విజేతలు తదితరులు పాల్గొన్నారు.

దొంగ అరెస్ట్: బంగారు ఆభరణాల రికవరీ

ప్రొద్దుటూరు, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): దొంగను అరెస్ట్ చేసి బంగారు ఆభరణాలు రికవరీ చేశామని రూరల్ సిఐ బాలమద్దిలేటి తెలిపారు. గురువారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో ఆయన ఈ విషయమై మాట్లాడుతూ మండలంలోని నంగనూరు పల్లి గ్రామానికి చెందిన టైరగాని మునయ్య గత నెల 9వ తేదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దొంగతనం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో గురువారం ప్రొద్దుటూరు మండలం, సిని హబ్ క్రాస్, ప్రొద్దుటూరు – మైదుకూరు రోడ్డు నందు ప్రొద్దుటూరు రూరల్ ఎస్ఐ యం. మహమ్మద్ రఫీ, ప్రొద్దుటూరు రూరల్ సిబ్బంది ఈ కేసులో ముద్దాయి అయిన వేముల మండలం రాచకుంటపల్లికి చెందిన మరక వినోద్ ను అదుపులోకి తీసుకుని, అతని నుండి సుమారు 60 గ్రాముల ఒక బంగారు చైన్, 36 గ్రాముల ఒక బంగారు హరం, సుమారు 32 గ్రాముల రెండు కంకణాలు, సుమారు 6.700 గ్రాములు ఒక గోల్డ్ రింగ్, సుమారు 14,700 గ్రాముల రెండు జతల చెవి కమ్మలు, సుమారు 5.860 గ్రాముల ఒక జత మాటీలు మొత్తం సుమారు 15.500 గ్రాములుగా వుండి వాటి విలువ సుమారు 4.6 లక్షల విలువైన ఆభరణాలు రికవరీ చేశామని వివరించారు. ముద్దాయిని కోర్టు కు హాజరు పరుస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల పరిశీలన

వలిగొండ మండల ప్రత్యేక అధికారి జగన్నాధ రావు

వలిగొండ, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం ముద్దపురం గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా దరఖాస్తు చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి జగన్నాథరావు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాల సేకరణలోఎంపీడీవో డి,జితేందర్ రెడ్డి, ఎంపీఓ కేదారేశ్వర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ మార్కెట్ లో..

చిరు వ్యాపారులకు అవకాశం ఇవ్వండి

మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం

మేడ్చల్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన మార్కెట్లో రోడ్డు విస్తరణలో భాగంగా మున్సిపాలిటీ అధికారులు సమాచారం లేకుండా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే దుకాణాలను తొలగిస్తున్నారనే విషయం తెలుసుకొని బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,పాతూరి సుధాకర్ రెడ్డి,సంఘటన స్థలాన్ని చేరుకొని చిరు వ్యాపారులకు మద్దతుగా మున్సిపల్ అధికారులతో మాట్లాడి వారికి వ్యాపారం చేసుకొనుటకు మేడ్చల్ మార్కెట్ యార్డులో వ్యాపారం చేసుకొనుటకు అవకాశం కల్పించాలని మార్కెట్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శిలు లవంగ శ్రీకాంత్,జకట ప్రేమ్ దాస్,జగన్ గౌడ్, చేర్వుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,రతన్ రాథోడ్,బొజ్జ వంశీ రెడ్డి,బొజ్జ రాఘవ రెడ్డి, గొపు నాగరాజ్,అర్జున్,జాకట బాబు దాస్,మహేష్ గౌళీకర్, సర్వేశ్వర రెడ్డి,కానుకంటి వంశీ విజయ్ వంజరి, తదితరులు పాల్గొన్నారు.

నాగులగుంపు గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

అశ్వరావుపేట, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): అశ్వరావుపేట మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన మల్లాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల నాగులగుంపు గ్రామంలో ఉన్నటువంటి సియోను ప్రార్థన మందిరం లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందుగా గ్రామంలో గల ప్రార్థనా మందిరాన్ని రంగులతో అలంకరించారు. ఈ క్రమంలో ముందస్తుగా నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకలను పండువారీగూడెం నాగులగుంపు, దిబ్బగూడెం, రామన్నగూడెం, అల్లి గూడెం గ్రామాలకు సంబంధించిన సంఘస్తులు, విశ్వాసుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మందిరంలో కొవ్వొత్తుల వెలుగులతో ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ క్రీస్తు గీతాలు ఆలపించారు. అనంతరం చిన్న పిల్లలతో డాన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు సున్నం సియోను కుమార్ అశ్వారావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కాక చంద్రం, జాన్సన్ నెహ్రూ ,దేవదాసు, ప్రకాషరావు, భాస్కరరావు, సుధాకర్ ,ఎల్ రాజు ,దిలీప్, కే సీయోను, కుమార్, సియోన్, యూత్ తో పాటు సంఘ పెద్దలు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున యువత ఈ సెమీ క్రిస్మ స్ వేడుకల్లో పాల్గొన్నారు.

అధికారుల తీరు మారాలి..

40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి

వరంగల్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): వరంగల్ నగరం లోపల 40వ డివిజన్లో అభివృద్ధి పనులు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కొందరు అధికారుల పనితీరు నిర్లక్ష్యం వలన ప్రజల నుండి విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. పారిశుద్ధ్య పనులలో కార్మికులు ఉన్న వాహనములు సరిపడాలు లేవని చెత్తా ట్రాక్టర్ లేక 20 రోజులు గడుస్తుందని రెండు స్వచ్ఛ ఆటోలు ఖరాబై ఐదు నెలలు గడుస్తున్న వాటి స్థానంలో నూతన వాహనములు సమకూర్చలేదని కచ్చా కాలువలు పోర్చుకపోయి రోడ్డుపై నీరు ప్రవహిస్తున్నందున ప్రజలు నడవలేక పోతున్నారని జెసిబి అవసరమని సియం హెచ్ ఓ ఎం హెచ్ ఓ సూపర్వైజర్ శానిటరీ ఇన్స్పెక్టర్లకు చెప్పి పది రోజులు కావస్తున్న డివిజన్ కు పంపడం లేదు వాహనాలను సమకూర్చడం లేదు డివిజన్లో ఆరు నెలల నుండి స్తంభాలకు కొన్ని లైట్లు వెలగడం లేదని నూతనంగా స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేయాలని ఎన్నో మార్లు చెప్పిన రిపేర్లు లేవు కొత్తవి లేవు లైట్లు ఎప్పుడు వెలుగుతాయో ఎప్పుడు బంద్ అవుతుందో అంతుపట్టని విషయం చెట్లోళ్లగడ్డ వద్ద పైప్లైన్ లీకేజీ వేల లీటర్లు నీరు వృధా అవుతుందని సంబంధిత అధికారులకు తెలియపరిచిన ఇంతవరకు లీకేజీలు అరికట్టలేదు. దీనివల్ల కాలువ నుండి ఇండ్లలోకి నీరు వస్తుంది ఏ ఒక్క అధికారి కనీసం డివిజన్లో పర్యటించిన పాపాన పోలేదు. డివిజన్లో దాదాపు 16 కల్వర్టులు మూసుకుపోయి నందున మురుగునీరు బయటకు వెళ్లడం లేదని మేయర్ గుండు సుధారాణి డివిజన్ కు విచ్చేసినప్పుడు స్వయంగా చూసిన ఇంతవరకు ఈ పనులు కావడం లేదు ప్రస్తుత కమిషనర్ కి అనేక పర్యాయములు వినతిపత్రాలు ఇచ్చిన ఏ ఒక్క దాని పై స్పందించ లేదు. మూడు సంవత్సరాలనుండి కాలువలకు మార్కింగ్ ఇవ్వమని టౌన్ ప్లాన్ అధికారులకు తెలియపరిచినా ఇంతవరకు మార్కింగ్ ఇవ్వడం లేదు. దీనివలన స్మశాన వాటిక మునిగిపోతున్నవి. ఈ విధంగా ఉంటే డివిజన్ ఏ విధంగా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. పాలన విధానం ఏ విధంగా నడుస్తుందో ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అధికారుల విధానం లు మారాలి మారకుంటే త్వరలోనే ప్రజల మద్దతు కార్యాచరణ ప్రకటిస్తానని కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు.

కేరళ ప్రభుత్వంపై కేంద్రం కక్ష్య సాధింపు

వామపక్ష లౌకిక శక్తుల

బలోపేతంతో కేరళ ప్రజల హక్కుల పరిరక్షణ

శ్రీకాకుళం, డిసెంబరు 12 (నిఘా న్యూస్): వామపక్ష లౌకిక శక్తుల బలోపేతం ద్వారా కేరళ ప్రజల హక్కులను కాపాడవచ్చని సిఐటియు జిల్లా సినీయర్ నాయకులు కె.శ్రీనివాసు అన్నారు. బుధవారం శ్రీకాకుళంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో కేరళ సంఘీభావ సభ సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు అధ్యక్షతన సిఐటియు,అఖిల భారత కిసాన్ సభ,అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభలో ఆయనతో పాటు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మోహనరావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల.ప్రసాద్ మాట్లాడుతూ కేరళ ప్రజల హక్కులు పరిరక్షించాలి, ప్రత్యామ్నాయ వామపక్షాలను బలోపేతం చేయాలి అనే నినాదంతో దేశవ్యాప్తంగా ప్రచారం చేయాలని డిసెంబరు 11న కేరళ సంఘీభావ దినం జరపాలని పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీజేపీ యేతర ప్రభుత్వాల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని, ముఖ్యంగా కేరళలోని సిపియం నాయకత్వాన ఉన్న వామపక్ష ప్రభుత్వానికి అనేక ఆటంకాలు,అడ్డంకులు కల్పించిందని అన్నారు. కేరళపై కేంద్ర బిజెపి ప్రభుత్వం కక్షగట్టి లక్ష కోట్లకు పైగా రావాల్సిన న్యాయమైన వాటా ఇవ్వకుండా ఆ రాష్ట్ర అభివృద్ధిని అస్థిర పరిచేందుకు కుయుక్తులు పన్నుతున్నది. సిపిఎం నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వం ప్రజానుకూల విధానాలను అమలు చేస్తున్నది.కేంద్ర బిజెపి గవర్నరును అడ్డం పెట్టుకుని రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను తొక్కిపెడుతున్నారు. భారత దేశ రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూర్తి విఘాతం కల్పిస్తున్నది. కేరళ రాష్ట్రంలో సహకార రంగాన్ని నాశనం చేయడానికి కేంద్రం కంకణం కట్టుకుందని విమర్శించారు.భారత పెట్రోలియం లాంటి భారీ పరిశ్రమలను అమ్మడానికి పూనుకున్నది. రాష్ట్ర ప్రభుత్వమే కొంటామన్నా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడానికి నిరాకరించింది.కేరళలో కనీస వేతనం రోజుకు ఆరు వందలైతే, అత్యధిక మంది కార్మికులు వెయ్యికి పైగా జీతం ఉంది.రాష్ట్రంలో 30 రకాల వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేసి అన్ని రంగాల కార్మికులకు కనీసమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.13 రకాల నిత్యావసర సరుకులు ప్రజలకు అతి తక్కువ ధరకు అందిస్తున్నారు. ఈ సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు అల్లు.మహాలక్ష్మి, కె.సూరయ్య, జిల్లా కార్యదర్శి ఎన్.వి.రమణ నాయకులు కె.గోపి, టి.ప్రవీణ ఎల్.రామప్పడు పాల్గొన్నారు.

కబ్జాల కారణంగా.. నదిని మరిపిస్తున్న ప్రధాన రహదారి

సాయి నగర్ పంచాయతీ సర్పంచ్ డివి రమణ

తిరుపతి, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు తిరుపతి రూరల్ మండలం సాయినగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ డి.వి. రమణ మరియు కేశవాయన గుంట, సాయినగర్ నివాసుల కలిసి వినతి పత్రాన్ని అందించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేశవాయన గుంట చివరి వీధికి ఆనుకొని మజ్జిగ కాలువ ఉన్నది. ఇది తిరుపతి ఈఎస్ఐ హాస్పిటల్, ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ దగ్గర నుండి అవిలాల, లింగేశ్వర్ నగర్ గ్రామ పంచాయతీలతో కలిసి మున్సిపల్ పరిధిలోని కేశవాయన గుంట రాఘవేంద్ర నగర్, ఎస్పీడీసీఎల్ విద్యుత్ సంస్థ వెనుక నుండి టీటీడీ వారి శ్రీనివాస కళ్యాణ మండపాల నుండి తిరుచానూరు రోడ్డు క్రాస్ చేసి పార్వతీపురం మధ్యలో నుండి వెళ్తున్నది. దీనికి వందల సంవత్సరాల చరిత్ర ఉన్నది. వర్షాకాలంలో ఈ కాలువలో ప్రవహించే వరద నీరు చిన్నపాటి నది ప్రవాహాన్ని తలపిస్తూ ప్రవహిస్తుంది. లింగేశ్వర నగర్ పంచాయతీ వరకు ఈ కాలువ నిర్మాణం గతంలోనే ప్రభుత్వం వారు నిర్మించి ఉన్నారు. కేశవాయన గుంట ప్రక్కన తిరుపతి కార్పొరేషన్ వారు నిర్మించియున్నారు. అయితే కేశవయన గుంట ప్రధాన వీధి (మున్సిపల్ నీళ్ళ ట్యాంకు) దగ్గర నుండి రాఘవేంద్ర నగర్ టిటిడి కళ్యాణ మండపాల వరకు కాలువలో కొంత భాగం ఆక్రమణలు కారణంగా నీటి కాలువ కుచించుకొని పోయినది. ఫలితంగా వర్షాకాలంలో నీళ్లు అన్ని సక్రమంగా పూర్తిగా పోలేకున్నాయి. ఫలితంగా కేశవాయన గుంటలోని ప్రధాన వీధి వర్షాకాలంలో ఒక నది లాగా ప్రవహిస్తూ నివాస ప్రజలు అడుగుపెడితే నీటిలో కొట్టుకొని పోయేంత ప్రమాదకరంగా తయారైనది. తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల పడుతున్న ఇబ్బందులను తెలిపారు. కేశవయనగుంట నుండి తూర్పు వైపుకు ప్రవహించే మజ్జిగ కాలువలో వరద నీళ్లన్నీ సక్రమంగా పోవునట్లు కాలువ నిర్మాణం చేపట్టవలసిందిగా కోరారు. కేశవవాయనగుంట ప్రధాన వీధిని కొంచెం ఎత్తు లేపి రెండు లైన్ల రోడ్డు నిర్మాణం చేయవలసినది. సదరు రోడ్డుకు ఇరువైపులా ఉన్న సైడ్ కాలువలు నాలుగు అడుగులు వెడల్పు చేసినచో పైనుండి వచ్చే నీరు రోడ్డు పైకి రాకుండా చేయవచ్చును. దయతో అత్యంత ప్రజా అవసరాలైన ఈ పనులను వెంటనే పూర్తి చేయించి ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న నివాసులకు వరద ముప్పు నుండి కాపాడవలసిందిగా డి.వి.రమణ విజ్ఞప్తి చేశారు. అలాగే దీనిపై తగు చర్యలు తీసుకోవాలని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని కి తిరుపతి ఎమ్మెల్యేకి,జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలను అందించామని తెలిపారు.

రేషన్ పంపిణీలో జాప్యం తగదు

జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

శ్రీకాకుళం, డిసెంబరు 12 (నిఘా న్యూస్): ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీని వేగవంతం చేసి అర్హులైన తెల్ల రేషన్ కార్డు దారులకు సకాలంలో వారి ఇంటి ముంగిటికే సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు.కలక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం రేషన్ డీలర్లు, ఎండిఓ ఆపరేటర్లు, వేర్ హౌసింగ్ గొడౌన్ ఇన్చార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బియ్యం పంపిణీ లో ఎటువంటి సాంకేతిక పరమైన సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించి బియ్యం పంపిణీకి ఇబ్బంది లేకుండా చూడాలని, కార్డు దారుల ఇళ్ల వద్దకు బియ్యం సరఫరా చేయాలనన్నారు. జిల్లాలో రేషన్ సరకుల పంపిణీ సక్రమంగా జరగడం లేదన్న ఫిర్యాదు ఒక్కటి కూడా లేకుండా పనిచేయాలన్నారు. గిరిజన ప్రాంతాలకు సైతం రేషన్ సకాలంలో అందాలని సూచించారు. సమావేశంలో పలువురు సిఎస్డిటీలు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ టీ.వేణుగోపాల్, జిల్లా సరఫరాల అధికారి జి.సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్ర నగర్ లో కార్పొరేటర్ పర్యటన

నాచారం, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): రాఘవేంద్ర నగర్, ఇందిరా నగర్ లకు వెళ్లే దారులన్నీ దాదాపుగా అన్ని భూగర్భ డ్రైనేజీలు మంచినీటి సమస్యలు పరిష్కరించి విశాలమైన సిమెంటు రోడ్లు ఏర్పాటు చేయడమైనది. కేవలం ఆర్ఎస్ తిరుమల టవర్ నుండి శాంతి గార్డెన్స్ మూల వరకు ఇదివరకు మంజూరైన కాంట్రాక్టర్ పనులు చేయక పోవడంతో పెండింగ్ లో పడ్డది. ఇదే విషయమై స్థానిక ప్రజలు పలుమార్లు కార్పొరేటర్ శాంతికి విజ్ఞప్తి చేశారు. డి.ఈ.బాలకృష్ణ, ఏఈ కీర్తితో కలిసి కార్పొరేటర్ శాంతి కాలనీలో పర్యటించారు. ముందుగా డ్రైనేజీ సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఎస్టిమేషన్లు తయారు చేయవలసిందిగా కార్పోరేటర్ అధికారులకు సూచించారు. తొందర్లోనే నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభమయ్యేలా చూస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్,మేకల ముత్యం రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, విఠల్ యాదవ్, దాసరి కర్ణ, కిట్టు సత్యం, రహీం ఆదిల్ మురళి, వెంకటేష్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ విజేతలకు బహుమతులు

ధర్మపురి, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో సీఎం కప్ మండల స్థాయి ఆటల పోటీలు రెండు రోజులు నిర్వహించారు.క్రీడ పోటీలలో పురుషులు కబడ్డీ లంబాడి తండ (బి),ఖో ఖో నంది మేడారం,వాలీబాల్ కమ్మర్ ఖాన్ పేట గ్రామాల టీంలు గెలుపొందారు.మహిళలు కబడ్డీ నంది మేడారం కోకో నంది మేడారం వాలీబాల్ మల్లాపూర్ గ్రామాల టీంలు గెలుపొందారు. క్రీడ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఏఎంసీ చైర్మన్ రుప్లనాయక్ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య,మండల ప్రత్యేక అధికారి వీరబుచ్చయ్య, తహసిల్దార్ ఆరిఫోద్దిన్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంఈఓ ఛాయాదేవి,ఎంపీఓ రమేష్,టిజిఆర్ఎస్ ప్రిన్సిపాల్ విద్యాసాగర్,వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, సౌజన్య,గట్టయ్య,శ్రీధర్ నర్మద,భాగ్యలక్ష్మి,స్రవంతి, స్వరూప పాల్గొన్నారు.

చందుర్తి లో అయ్యప్ప మహా పడిపూజ

వేములవాడ, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): వేములవాడ నియోజక వర్గంలోని చందుర్తి మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన సామూహిక అయ్యప్ప మహా పడిపూజా మహోత్సవంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగుబి మనోహర్బి రెడ్డి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్,మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ సర్పంచ్ చిలుక అంజిబాబు, బైరగోని రమేష్, శ్రీహరి రెడ్డి, కమలాకర్, నగేష్, మహేష్, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహంలోనే విద్యార్థులకు చికిత్స

- బిఆర్ఎస్ నేతలు సబిత, సత్యవతి రాథోడ్ మండిపాటు
- విద్యార్థులను పరామర్శించేందుకు నిరాకరణ
- ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్
- హాస్టల్ ముందు బీఆర్ఎస్ నాయకుల ధర్నా

తాండూరు, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యపు పాలన వల్లనే విద్యార్థులు ఇన్ని అవస్థలు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ పాలనపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. తాండూరు పట్టణంలోని ట్రైబల్ బాలికల హాస్టల్‌లో ఫుడ్ ఫాయిజన్ వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురైన సంఘటన తెలిసిందే. కొందరు విద్యార్థుల పరిస్థితి ప్రమాదకరంగా ఉందని సమాచారం. ఫుడ్ ఫాయిజన్ వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి కావడానికి కారణం కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యపు పాలనే అని మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పట్లోళ్ల దీపా, మండిపడ్డారు. విద్యార్థులకు పరామర్శించడానికి వచ్చిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అనుమతించక పోవడంతో ఎందుకు అడ్డుకుంటున్నారు, అంటూ బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరామర్శించడానికి వస్తున్న మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి సత్యవతి రాథోడ్ ను వికారాబాద్ జిల్లా కేంద్రంలో అడ్డుకోవడం దేనికని ప్రశ్నించారు. విద్యార్థుల అనారోగ్యానికి కారణం బీఆర్ఎస్ పార్టీ అని బీఆర్ఎస్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం సరికాదని హెచ్చరించారు. అదేవిధంగా విద్యార్థులను వసతి గృహంలో ఉంచి చికిత్స చేయడం ఎందుకని మెరుగైన వైద్యం నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు పరామర్శించడానికి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అనుమతించక పోవడంతో బీఆర్ఎస్ నేతలు కలెక్టర్ తో వాగ్వాదానికి దిగారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఎవరిని అనుమతించడం లేదని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు.

ఆరు గ్యారెంటీలపై డాక్యుమెంటరీ చిత్రం

కెమెరా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన కౌన్సిలర్ అక్కమ్మ

పెబ్బేరు, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై అవగాహన కల్పించేందుకు పెబ్బేరులో ఆరు గురి బృందం డాక్యుమెంటరీని చిత్రీకరిస్తోంది.గురువారం పెబ్బేరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ కర్రెమ్మ గుడి ప్రాంతంలో తీస్తున్న డాక్యుమెంటరీని కౌన్సిలర్ అక్కమ్మ కెమెరా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వైవి రమణా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డాక్యుమెంటరీ కో ఆర్డినేటర్ రామదాసు నేతృత్వంలో చిత్రీకరణ జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగానే వనపర్తి జిల్లాలోనూ ఎమ్మెల్యే మేఘా రెడ్డి సూచనల మేరకు శ్రీనివాస్గౌడ్, బుచ్చన్న, రంజిత్ కుమార్ల ఆధ్వర్యంలో మూడు రోజులుగా షూటింగ్ చేస్తున్నామని, గురువారం పెబ్బేరులో కొన్ని సన్నివేశాలను స్థానిక నటులతో తీశామని చెప్పారు. కార్యక్రమంలో కెమెరామెన్ శివ, డ్రోప్ ఆపరేటర్ కృష్ణ, స్థానిక నటులు కొంతం సత్యనారాయణ రెడ్డి, సర్వా రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై కుటుంబానికి... 16లక్షలు అందజేసిన తోటి మిత్రులు

మృతుడు ఎస్సై హరీష్ తల్లి దండ్రులకు అండగా నిలిచిన ఎస్సైలు

భూపాలపల్లి, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): ములుగు జిల్లా వాజేడు మండలంలో గల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై.హరీష్ ఇటీవలె ఆత్మహత్య చేసుకోగా ఆయన దశదిన కార్యక్రమానికి 2020 బ్యాచ్ ఎస్ఐ లు, స్నేహితులు గురువారం హాజరై హరీష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భౌతికంగా మా నుండి దూరమైన నీ జ్ఞాపకాలు నిత్యం మా మదిలో పదిలంగా ఉంటాయని, అంతేకాకుండా నీవు లేని మీ కుటుంబానికి అండగా మేము ఉంటామని హరీష్ తల్లిదండ్రులకు భరోసానిచ్చారు. అంతేకాకుండా ఒక కొడుకు దూరమైన దేవుడు ఇచ్చిన 2020 బ్యాచ్ ఎస్సైలము కొడుకులుగా ఉంటూ ఏ ఆపద వచ్చినా మీకు వెన్నంటే ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం కీ. శే.హరీష్ తల్లిదండ్రులకు సుమారు 16 లక్షల రూపాయల ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 2020 బ్యాచ్ ఎస్సైలు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో పులి సంచారం

తాడ్వాయి, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో పులి సంచరిస్తున్నట్లు మంగపేట మండల అటవీ ప్రాంతం నుండి తాడ్వాయి రేంజ్ పంబాపూర్ ప్రాంతంలో పెద్దపులి తిరుగుతున్నట్లు గా ఉన్న సమాచారంతో అటవీశాఖ యంత్రాంగం అప్రమత్తమైంది. దీంతో రేంజ్ అటవీశాఖ అధికారులకు పులి సంచరించిన జాగలలో అడుగులు కనిపించడంతో వాస్తవ నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం కాగా మండలంలోని ప్రజలు, రైతులు రాత్రి సమయంలో ఒంటరిగా ఎక్కడికి వెళ్ళకూడదని, మూగ జీవాలను సైతం మేత కోసం అడవికి తరలించవద్దని అట విశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

మూర్ఖపు ముఖ్యమంత్రి... నాయకత్వంలో పెరిగిన భూ సమస్యలు

గడచిన ఐదేళ్లలో అధికమైన భూ వివాదాలు

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): ప్రజలు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని బొల్లవరం హరిజనవాడాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రజల నుండి భూసమస్యల వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులలో ప్రజలు ఇచ్చిన అర్జీలకు ప్రభుత్వం పరిష్కార మార్గం చూపుతుందని తెలిపారు. మీ భూమిపై మీహక్కే తప్ప ప్రభుత్వానికి ఎటువంటి హక్కు ఉండదనే నినాదంతో నాటి మూర్ఖపు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసిన ఘనత ఈ కూటమి ప్రభుత్వందేనని వివరించారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు ఇచ్చిన అర్జీలలో పరిష్కరించదగినవి వెంటనే పరిష్కరిస్తామన్నారు. తక్షణమే పరిష్కరించలేనివి పరిశీలించి 45 రోజుల్లో తప్పక పారిష్కరిస్తామని తెలిపారు. గడిచిన అయిదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలు అధిక మయ్యాయని అన్నారు. కొందరు దౌర్జన్యాలతో తమ భూములు ఆక్రమించుకున్నారంటూ బాధితులు తమ ప్రభుత్వానికి వివిధ కార్యక్రమాల ద్వారా వినతి పత్రాలు అందజేశారన్నారు. ఐదు నెలల కాలంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై లక్షా 70 వేలకు పైగా వినతులు రాగా అందులో 80 వేల వరకు భూ సమస్యలపైనే వచ్చాయన్నారు. బాధితుల నుంచి వస్తున్న వినతుల నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు. ఈ సదస్సుల్లో రెవెన్యూ, అటవీ, దేవాదాయ శాఖ అధికారులు రికార్డులతో సహా పాల్గొంటున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపొద్దని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు యనమల రామసుబ్బారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

కేరళ డ్రమ్స్ తో సాగిన వైనం : అలరించిన మహిళల కోలాటం

ప్రొద్దుటూరు, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): స్థానిక పెన్నానది తీరంలో ఉన్న అయ్యప్ప స్వామి వారి ఆలయంలో డిసెంబర్ 1వ తేదీ ఆదివారం జరిగిన లక్ష్యార్చన మహోత్సవంలో భాగంగా గురువారం ప్రొద్దుటూరు పురవీధులలో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాత:కాలం నుండి స్వామి వారి మూలవిరాట్టుకు విశేష గోక్షీర, పంచామృత అభిషేకాలు, అర్చనలు, పుష్పాలంకరణ నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా రూపొందించిన హంస వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారి శాల నుండి మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, కేరళ డ్రమ్స్ తో దీక్షాదారుల అయ్యప్ప స్వామి నామ సంకీర్తనతో, బాణ సంచా, కేరళ డ్రమ్స్ తో మెయిన్ బజార్, సుందరాచార్యుల వీధి, గాంధీ రోడ్డు మీదుగా శివాలయం వరకు తిరిగి అయ్యప్ప స్వామి ఆలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో స్వామి అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు కొవ్వూరు రమేష్ రెడ్డి, టిటిడి మాజీ పాలక మండలి సభ్యులు టంగుటూరు మారుతీ ప్రసాద్, నారాయణ, సతీష్, వాసు, వినోద్, సంతోష్ పాల్గొన్నారు.

అహోబిలంకు యునెస్కో గుర్తింపు కోసం కృషి

- శ్రీ లక్ష్మి నరసింహస్వామి జన్మస్థలాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయండి
- కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసిన నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని నల్లమల అరణ్యంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి జన్మస్థలం అహోబిలంను ఆధ్యాత్మిక, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను నంద్యాల ఎంపీ, లోక్ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ఢిల్లీలోని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర షేఖావత్ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఎంపీ శబరి కలిసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రతి ఏటా జరిగే అహోబిలం పారువేట ఉత్సవాన్ని జాతీయ పత్రికల జాబితాలో సంస్కృతీ సంపదగా నమోదు చేయాలని, యునెస్కో గుర్తింపు కోసం అంగీకరించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సిఫారసు చేసి వినతి పత్రాన్ని కూడా ఎంపీ శబరి కేంద్ర మంత్రికి అందజేశారు. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు గుర్తింపు కల్పించడమే కాకుండా ఈ ఉత్సవానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంలో కూడా సహాయ పడుతుందని, యునెస్కో గుర్తింపు వల్ల మా ప్రాంత పర్యాటక అభివృద్ధికి, ప్రజా చైతన్యానికి, స్థానిక కళల సంరక్షణకు పునాదులు వేయవచ్చని కేంద్ర పర్యాటక శాఖ మంత్రికి వివరించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి జన్మస్థలం అహోబిలాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎంపీ శబరి కోరారు.

ప్రకృతి ఆధారిత పంటలను ఆదరించాలి

విశాఖపట్నం, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): ప్రకృతి ఆధారిత పంటలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని విశాఖ జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ కోరారు. మద్దిపాలెంలోని ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఆర్గానిక్ మేళాను కమిషనర్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 15 వరకు విశాఖ ఆర్గానిక్ మేళా జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి ఆధారంగా పండిన పంటలను ఆహారంగా తీసుకోవాలని ఆయన కోరారు.

నీటితో నిండిన అనంతాళ వారి ఆలయం

తిరుపతి, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): తిరుమల అనంతాలవారి తోటలోని ఆలయంలో బుధవారం నుంచి కురుస్తున్న వర్షాలు వర్షపు నీటితో అనంతాళ వారి ఆలయము కోనేరు, ఆలయం ఆ ప్రాంతం మొత్తము నీటితో నిండి పోవడంతో భక్తులు అనంతలవారు స్వామి దర్శనానికి నోచుకోలేకపోతున్నారని పలువురు భక్తులు ఆవేదన చెందారు.ఈ సందర్భంగా భక్తులు కొంతమంది ప్రాంతాల వారి తోట నుండి నీటిని బయట పంపేందుకు శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని ఉన్నతాధికారులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశామని పలువురు భక్తులు తెలిపారు.

ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించండి

- 10 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదం
- హైదరాబాద్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం
- హైదరాబాద్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు కృష్ణ యాదవ్

హైదరాబాద్, డిసెంబర్ 12 (నిఘా న్యూస్): తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం గురువారం ఖైరతాబాద్‌లోని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ బిల్డింగ్ మీటింగ్ హాల్‌లో హైదరాబాద్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్ అధ్యకతన జరిగింది. కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ప్రారంభించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిజిఒ రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాసరావు, ఏ సత్య నారాయణ హాజరయ్యారు. పలు తీర్మానాలను ఈ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డి ఏ లను వెంటనే విడుదల చేస్తూ సదరు బకాయిలను నగదు రూపంలో చెల్లించాలని, ప్రభుత్వం ఉద్యోగుల పెన్షనర్ల సమస్యల సహకారంతో అనగా కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తి లో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇ.హెచ్.ఎస్)ను వెంటనే అమలు పరచాలని ఏకగ్రీవంగా ఆమోదించారు. అదేవిధంగా ట్రస్ట్‌లో ఉద్యోగులకు సమాన భాగస్వామ్యం కల్పించాలని, రాష్ట్రంలో సిపిఎస్, యుపిఎస్ లు రద్దు చేసి పాత పెన్షన్ ఓపిఎస్ ను పునరుద్ధరణ చేయాలని తీర్మానించారు. తెలంగాణ రెండవ పి.ఆర్.సి. రిపోర్ట్ ను వెంటనే తప్పించుకొని ఉద్యోగులకు మెరుగైన పేమెంట్ తో పి.ఆర్.సి. ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు జి.పి.ఎఫ్, మెడికల్ బిల్లులు, అన్నీ రకాల ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. జిల్లా స్థాయి జాయింట్ స్టాఫ్ జోనల్ ఆఫీసర్స్ కమిటీ పునరుద్ధరించాలని, కొత్త జిల్లాలు మాత్రమే ఏర్పాటు చేసి అందుకు సరిపడు ఉద్యోగులను నియమించుకుండ హైదరాబాద్‌లో ఉన్న ఉద్యోగులను వేరే జిల్లాలకు టైపర్ గేషన్‌లో పంపడం వలన హైదరాబాద్‌లో జిల్లా కార్యాలయాల్లో ఉన్న ఉద్యోగులకు పని భారం పెరిగినందున వెంటనే నూతన నియామకాలు చేపట్టాలి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన తో ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా హైదరాబాద్ జిల్లాలో పని చేస్తున్న అధికారులకు మరింత మెరుగైన నైపుణ్యం పెంపొందించుటకు ఇతర దేశాలకు పంపించే ఏర్పాటు చేయాలి,టిజి హైదరాబాద్ జిల్లా శాఖ సంఘ భవన నిర్మించు కొనడానికి 1000గజాలకు తక్కువ కాకుండ హైదరాబాద్ జిల్లా పరిధిలో స్థలం కేటాయించాలి,ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా శాఖ డైరీ, క్యాలెండరీ లను డిసెంబర్ 31 లోపే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత ఆవిష్కరింప చేయాలని ఆమోదించడం జరిగినది.పై తీర్మానాలను కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యవర్గ సమావేశంలో కేంద్ర సంఘ కోశాధికారి ఎం.ఉపేందర్ రెడ్డి, మహిళా ప్రతినిది దీపా రెడ్డి, టిజి. హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షులు జి.ఆశిన్న, ట్రెజరర్ ముదుగూరి వెంకట రమణ, వైస్ ప్రెసిడెంట్స్ డా.ఎస్ సురేందర్, అలువాల రాజేందర్, పంజుల రెడ్డి, జాయింట్ సిక్రేటరీస్ మహమ్మద్ గౌస్, వి.శ్రీరామ, డా.శ్రీమితి, సునీత జోషి, ఆధనైనంగ్ సక్రబర్ క్రమత పూనమ్, పబ్లిసిటి సెక్రటరీ మంచాల రమందర్ ఆఫీసు సెక్రటర్ గోపాల కృష్ణ, కల్చరల్ సెక్రటరీ రమేశ్, స్పార్ట్స్ & గేమ్స్ సెక్రటరీ డా.ఎం.సందీప్ కుమార్ ఎక్సిక్యూటివ్ కమిటి మెంబర్స్ జూపల్లి నరసింహ రామ్, శ్రావణ్ కుమార్ రెడ్డి, పావని శ్రీది శ్రావణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com